APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



జడ్చర్ల బైపాస్‌కు గడ్కరీ ఓకే 2లో..

**రిపోర్టర్లు కావలెను**
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 31-07-2025 | సంపుటి : 15 | సంచిక : 348 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## ఎమ్మెల్యేనా? కాదా?

- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత
- నేడు తీర్పు వెలువరించే అవకాశం

2లో..



## నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

- నింగిలోకి దూసుకెళ్లిన ఉమ్మడి ఉపగ్రహం

2లో..



## ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

- ఇప్పటివరకు 43 ఓటిటి వేదికలను బ్లాక్ చేసాం
- లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

2లో..



## సీఎంతో మీనాక్షి మేడమ్ భేటీ!

- నామినేటెడ్ పోస్టులభర్తీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై చర్చ
- ఢిల్లీలో బీసీ రిజర్వేషన్లపై ధర్నా, రాష్ట్రపతి వినతి, కీలక నిర్ణయాలు

2లో..



2లో..

## బెట్టింగ్ యాప్‌ల కేసు

- ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్



2లో..

## ట్రంప్ సుంకాల దాడి

- భారత్‌పై 25 శాతం విధిస్తున్నట్లు వెల్లడి

# స్వపక్షంలో విపక్షం!

- తెలంగాణ పొలిటికల్ గేమ్స్?
- రాజకీయాల్లో అధికార,ప్రతిపక్షం మధ్య పోరు కొనసాగటం సాధారణం
- తెలంగాణ రాజకీయాల్లో మరో స్పెషల్ ట్రెండ్ కొనసాగుతోంది.
- ఇది తాడో పేడో తేల్చుకునే స్థాయికి వెళుతున్న నేపథ్యం.
- మూడు ప్రధాన పార్టీల్లో ఈ ధోరణి బలంగానే ఉందన్న అభిప్రాయం.
- రేవంత్‌కు షాకిచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి?
- బీజేపీలో బండితో ఢీ అంటే ఢీ అంటున్న ఈటల రాజేందర్?
- బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్!పార్టీ నిర్ణయాలను ప్రశ్నిస్తున్న నేపథ్యం?



**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరి వార్త) :**

సాధారణంగా రాజకీయాల్లో అధికారపక్షం, ప్రతిపక్షం ఉంటాయి. కానీ తెలంగాణ రాజకీయాల్లో మరో స్పెషల్ కూడా ఉన్నది.అదే స్వపక్షం లో విపక్షం. పార్టీలో ఆధిపత్యం కోసం ఆరాటం. ప్రత్యర్థి పార్టీలతో పోరాడుతున్న రాజకీయ పార్టీలు అంతర్గత తలనొప్పులపైనా దృష్టిసారిస్తున్న పరిస్థితి కన్పిస్తోంది ఇది తాడో పేడో తేల్చుకునే స్థాయికి వెళుతున్నాయి.

**మూడు ప్రధాన పార్టీల్లో ఈ ధోరణినే**

రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీల్లో ఈ ధోరణి బలంగానే ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ఇది ఆయా పార్టీల అధిష్ఠానాలకు తలనొప్పిగా తయారైంది. ఇప్పటి వరకూ పార్టీ వేదికలు, నాయకుల సమావేశాలకు పరిమితమైన ఆధిపత్యపోరు ఇప్పుడు రోడ్డున పడుతున్నది. ఎవరి బలం ఎంతో చాటుకునేందుకు సిద్ధం అవుతున్న పరిస్థితి కన్పిస్తోంది. ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తప్పుబట్టి హాట్ టాపిక్ అయ్యారు. ఇక బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ కొనసాగుతోంది. తెలంగాణ జాగృతి కార్యక్రమాలను ఆమె విస్తృతం చేస్తున్నారు. పార్టీ తీసుకుంటున్న

మిగతా 2వ పేజీలో..



# ఢిల్లీకి పోయొస్త..

## ఢిల్లీ పర్యటనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధం

- బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రత్యక్ష పోరాటానికి రెడీ!
- ఉమ్మడి జిల్లాలలో బహిరంగ సభలకు నిర్ణయం

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త) :**

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటనకు సిద్ధం అవుతున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ప్రత్యక్ష పోరాటానికి ఆయన రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ బీసీ నాయకులతో కలిసి ఆయన ఈ పర్యటన చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది రాష్ట్రపతిని కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఆవశ్యకతను వివరించనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం బీఆర్ఎస్ నేతలు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆగస్టు 6న బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ధర్నా చేపట్టనుంది. ఆ తర్వాత కేసీఆర్ కార్యక్రమం ఉంటుందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ బీసీలకు 42% కోటా అమలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ పై ఒత్తిడి తేవాలని ఆ పార్టీ భావిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రజల్లో చైతన్యమే లక్ష్యంగా మరో ఉద్యమం చేపడతామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో బీసీ నేతలు వరుసగా సమావేశం అయ్యారు. రాష్ట్రంలోని ఉమ్మడి 10 జిల్లాల వారీగా బహిరంగ సభలు నిర్వహించా లని నిర్ణయించారు. ఆగస్టు 8న కరీంనగర్ వేదికగా శంఖారావం పూరించనున్నట్లు బీఆర్ఎస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే కేసీఆరే స్వయంగా రంగంలోకి దిగాలని భావించడం తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది.

# జూబ్లీహిల్స్ ఎన్నిక విషయంలో పొన్నం పొగ!

- గతంలోనే పార్టీ నేతలను అప్రమత్తం చేసిన సీఎం.
- సీఎం హెచ్చరికను పెడచెవిన పెట్టి పాటించకపోవడంతో వివాదం?
- పొన్నం ఏమైనా కాంగ్రెస్ పార్టీ హైకమాండా? ఫిరోజ్ ఖాన్ కౌంటర్!

తెలంగాణలో జూబ్లీహిల్స్ రిచెస్ట్ నియోజకవర్గంగా పేరున్న ఈ స్థానంలో సత్తా చాటేందుకు రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. అయితే ఈ క్రమంలో జూబ్లీహిల్స్ బై పోల్ అభ్యర్థి విషయంలో తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ లో చిచ్చు రాజేశాయి.



2లో..



# రాష్ట్రంలో మరో కొత్త డిస్కమ్

- కొత్త డిస్కమ్ పరిధిలోకి ఉచిత విద్యుత్ పథకాలు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

**హైదరాబాద్- నీలగిరి వార్త :**

రాష్ట్రంలోవిద్యుత్ విభాగం ప్రక్షాళన చేసేందుకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో కొత్తగా మరో డిస్కమ్ ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేసే డిస్కమ్‌కు వ్యవసాయ ఉచిత విద్యుత్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, స్కూళ్ళు కాలేజీలకు ఉచిత విద్యుత్ పథకాలన్ని కొత్త డిస్కమ్ పరిధిలోకి తీసుకు రావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్ గా కొత్త డిస్కమ్ పరిధి ఉండాలని ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దీంతో ఇపుడున్న డిస్కమ్‌ల పనితీరు మెరుగుపడుతుందని, జాతీయ

మిగతా 2వ పేజీలో..



# ఐదు రోజుల్లో బోనస్!

- రైతులకు 500 రూపాయల పంపిణీ
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

**ఖమ్మం- నీలగిరి వార్త :**

రాబోయే ఐదు రోజుల్లోనే రైతులకు ధాన్యం కొనుగోలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి బాట కార్యక్రమంలో

మిగతా 2లో..

## ఎపి లిక్కర్ కుంభకోణంలో
# కీలక మలుపు

- సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత
- 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్



**హైదరాబాద్- నీలగిరి వార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ. 11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన

మిగతా 2వ పేజీలో..

# గురుకుల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

- సమస్యలపై చిత్తశుద్ధి లేని సిఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన



**హైదరాబాద్- నీలగిరి వార్త :**

తెలంగాణలోని గురుకుల పాఠశాలల్లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గురుకులాలను వెంటాడుతున్న సమస్యలు, విద్యార్థుల నిరసనలపై ఆయన తీవ్రంగా స్పందించారు. తెలంగాణ భవిష్యత్ రోడ్డెక్కిందని సీఎం రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ పాలనలో గురుకుల విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాలు ఎక్కారు. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తమ సమస్యల పరిష్కారం కోసం గురుకుల పాఠశాలల విద్యార్థులు రోడ్లెక్కుతున్నారు అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాల జిల్లా అలంపూర్ మండలం

మిగతా 2వ పేజీలో..

# ఏపీలో అపార వనరులు

- వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు
- పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి
- సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని.. వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయాసంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు

మిగతా 2వ పేజీలో..



2లో..

# రష్యాలో భారీ భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు
- సునామీ హెచ్చరికల జారీ
- రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం
- అత్యవసర హెచ్చరికలు జారీ
- సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం

రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతోపాటు జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

# ఆసుపత్రి నిర్వహణలో మరింత మార్పు తీసుకువస్తా

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం నీలగిరి వార్త ప్రతినిధి**



నర్సీపట్నం ప్రభుత్వాసుపత్రికి ఎన్టీపీసీ అందించిన ఆధునిక అంబులెన్స్‌ను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించగా, స్పీకర్ గారు ప్రసంగిస్తూ ఆసుపత్రిలో గతంలో కంటే ఇప్పుడు 80 శాతం మెరుగుదల కనిపిస్తోందని, మిగిలిన 20 శాతం కూడా పూర్తిగా మెరుగుపరిచి ఆసుపత్రికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్లీనింగ్ పట్ల తృప్తికరత లేకపోవడం గమనించామన్నారు. అయితే మిగిలిన అంశాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. హాస్పిటల్ కి కావలసిన అవసరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో 16 మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా, విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోవడంపై విమర్శలు వస్తున్నాయని, ఈ విషయంలో మార్పు తేవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. వాహనాలు మిస్ కావడమే కొంతవరకు భద్రతా లోపాలకు కారణంగా పేర్కొన్నారు. ఇకపై నిర్వహించే రివ్యూ సమావేశాల్లో ఇలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు. వేడినీటి సౌకర్యం, సెంట్రల్ ఆక్సిజన్ వ్యవస్థ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చికిత్సకు అవసరమైన అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా వీటిని అందుబాటులోకి తేనున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి నాటికి ఆసుపత్రి భవనాల మరమ్మతులు పూర్తి చేసి, రంగులు వేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఆసుపత్రికి రాష్ట్రస్థాయి అవార్డులు రావాలంటే వైద్యులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రూ.35 లక్షల వ్యయంతో అందించిన ఆధునిక అంబులెన్స్ సౌకర్యాలు అత్యాధునికంగా ఉండి అత్యవసర వైద్యం కోసం ఉపయోగపడుతుందన్నారు. అంబులెన్స్ అందించిన ఎన్టిపిసి వారికి ధన్యవాదాలు తెలిపారు. హాస్పటల్లో మరమ్మత్తులకు ఇచ్చిన అంబులెన్స్ ను ఆగస్టు 15 కల్లా ఉపయోగం లోకి తీసుకురావాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు. ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తాను," అని స్పీకర్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ హెచ్ఆర్ హెడ్ బి.పాత్ర, డీసీహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, ఏపీ ఎంఎటిడిసి ఈఈ అచ్చం నాయుడు, సూపరింటెండెంట్ డాక్టర్ సుధా శారద, ఆర్డీవో వీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు సమాజంలో మంచి చేసిన వారిని ప్రజల మనసుల్లో చిరస్మరణీయులుగా నిలుస్తారని, సమాజానికి సేవలందించడంలో లయన్స్ క్లబ్ సేవలు ఉన్నతమైనవని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం కొవ్వూరు పట్టణంలోని లిటరరీ క్లబ్ నందు లయన్స్ ఇంటర్నేషనల్ ఇన్స్టాలేషన్ ఫంక్షన్ లో భాగంగా కొవ్వూరు తాళ్లపూడి దేవరపల్లి లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గవర్నర్ కొత్తపల్లి రవి కుమార్. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ కార్యక్రమంలో కొవ్వూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా పెనుమాక జయరాజు, కార్యదర్శి గా యాగంటి చలపతిరావు, ట్రెజరర్ గా పాలడుగుల లక్ష్మణరావు, తాళ్లపూడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా నామాన పరమేశ్వరరావు, కార్యదర్శి గా నున్న సోమశేఖర్ బాబు, ట్రెజరర్ గా యేల్లిన బ్రహ్మానందం, దేవరపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గా పెందుర్తి రమా రహిత, సెక్రటరీ గా ఆత్మూరి వెంకటేష్, ట్రెజరర్ గా పెందుర్తి సుధీర్ కుమార్. లచే జిల్లా గవర్నర్ కొత్తపల్లి రవికుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అవసరతలను గుర్తించి సహాయ సహకారాలు అందించడంలో లయన్స్ క్లబ్ ఉన్నతమైన ప్రమాణాలను అనుసరిస్తూ సేవలందిస్తుందన్నారు. సమాజంలో విద్యా వైద్యం రంగాల్లో అనేక మందికి సేవలు అందించారని ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని సమాజ సేవలో భాగస్తులైన లైన్స్ క్లబ్ ప్రభుత్వంతో కలిసి అవసరమైన సేవలను అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి అవసరమైన వసతులు అందించడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అవసరమైన పరికరాలను అందించడంలో లయన్స్ క్లబ్ సభ్యులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం పరచాలని అన్నారు ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, లయన్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, పాలెం పాటి చినబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని,మద్దిపాటి సత్యనారాయణ, నామాన బుల్లిబాబు, నాలం శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# తాళ్లపూడి మూడో విడత రిసర్వే ప్రారంభం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి రైతులు రీ సర్వేలో పాల్గొని వారి సమస్యల పరిష్కరించుకోవాలని తాళ్లపూడి మండలం తహసీల్దారి లక్ష్మీ లావణ్య అన్నారు ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్ట్ లో భాగంగా కొవ్వూరు డివిజన్, తాళ్లపూడి మండలం రీ సర్వే ఫేజ్ 3 లో భాగంగా అన్నదేవరపేట, తాళ్ల పూడి, కుకునూరు, వేగేశ్వరపురం, పెద్దేవం, మలకపల్లి, గ్రామాల్లో ప్రారంభం కానుం దని దీనిలో భాగంగా.. రెవెన్యూ రికార్డులు మరియు భూమి పై గల వ్యత్యాసాలను గుర్తించి సరిచేయడం జరు గుతుంది. గ్రామ సరిహద్దులు నిర్ధారించడం జరుగుతుంది. గ్రామం లో గల ప్రభుత్వ భూముల యొక్క సరిహద్దులను కొలత వేసి నిర్ధారించ బడుతుంది. రైతు వారీ భూములను సర్వే చేసి రీ సర్వే రికార్డులు తయారు చేయబ డుతుంది. గ్రామ ప్రజలు మరియు రైతులు అందరూ గ్రామంలో గల గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వేయర్ వారికి సహకరిం చాలని తాళ్లపూడి తహసీల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు.

# అన్నదాతకు యూరియా'యాతన'

### కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు

### అధిక ధరలతో అన్నదాత బతుకులతో ఆటలు

### తక్షణమే జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పలరాజు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**




ఎరువులు విత్తనాలు కల్తీ తో పాటు నల్ల బజారుకు తరలిస్తూ, కొందరు వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తూ, అధిక ధరలకు విక్రయిస్తూ అన్నదాత బతుకులతో ఆటలాడుతున్నారని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు బుధవారం మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే ప్రైవేటు వ్యాపారుల చర్యలతో అన్నదాతలను యూరి' యాతన' వెంటాడుతోందని తెలిపారు. ఎరువులు విత్తనాలు వ్యాపారులను నియంత్రణ చేసే వ్యవసాయ అధికార యంత్రాంగం, ... వ్యాపారులు ఇచ్చే లంచాలతో మొద్దు నిద్ర నటిస్తుండడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు యూరియా కోసం ప్రైవేటు దుకాణాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రతీ ఏడాది వ్యవసాయ గణాంకాల ప్రకారం ఏ పంట ఏ మేర సాగవుతుందో, వాటికి కావలసిన వ్యవసాయాధికారిక ఎరువుల లెక్కలు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ప్రతి ఏడాది ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాలు పెరుగుతున్నాయే తప్ప రైతాంగానికి కావలసిన సమయంలో, వ్యవసాయాధికారుల సహకారంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా అధిక ధరలకు అమ్ముతూ యదేచ్ఛగా అన్నదాతలను అప్పుల పాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏడాదికేడాది పెట్టుబడి ఖర్చులు మితిమీరి పెరుగుతుండడంతో వ్యవసాయ దారులు కూలీలుగా మారుతు న్నారని తెలిపారు. ప్రభుత్వము, పాలకులు వ్యవసాయాధికారులు ఇదే విధానం కొనసాగిస్తే కొద్ది రోజుల్లో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందనీ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు నల్ల బజారులో అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేస్తే తప్ప అన్నదాత కన్నీళ్లు ఆగవని కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి స్పష్టం చేశారు.

# పెట్రోల్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి - ఏ. ఐ.టి.యు.సి.

**హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా లో జీ.సీ.సీ. మరియు ఐ.టి.డి.ఎ. పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏ. ఐ.టీ.యు.సి. అనుబంధం)ఆధ్వర్యంలో పాడేరు లో సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి సోమేష్ మాట్లాడుతూ జిల్లాలో జి.సి.సి. మరియు ఐ.టి.డి. ఏ ల ఆధ్వర్యం లో నడుస్తున్న పెట్రోల్ బంకుల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, కార్మిక చట్టాలు అమలు చేయటం లేదని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతన జీ.ఓ. ప్రకారం ఏ బంకులోనూ, ఏ కేటగిరీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. అలాగే నిర్ణీత పని గంటలు అమలు కావడం లేదని,కార్మిక చట్టాలను అనుసరించి ఈ.ఎస్.ఐ. వైద్యం, పీ.ఎఫ్. రికవరీ కూడా అమలు జరగడం లేదని. ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీ సీ సీ, ఐటిడిఎ ఆధ్వర్యంలోనీ పెట్రోల్ బంకుల్లో కార్మిక చట్టాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి అధికారులను కోరటం జరిగిందని అన్నారు. అలానే అన్ని కేటగిరి కార్మికులకు కనీస వేతనాలు వెంటనే అమలు చేయాలని,అధనపు పని గంటలకు ఓవర్ టైమ్ జీతం చెల్లించాలని,కార్మికుల జీతాలు వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేయాలని,కార్మికులకు జీత బత్యాల వివరాలు పే స్లిప్పులు. ద్వారా ఇవ్వాలని,కార్మికులు అందరికీ ఈ.ఎస్.ఐ., పీ.ఎఫ్. సదుపాయం కల్పించేలా జీ. సీ. సీ.మరియు ఐటిడిఎ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసి కార్మికులకు అందించేలా చూడాలని అన్నారు. థర్డ్ పార్టీ ఏజెన్సీ అయిన యాజమాన్యం నేటికి జీతాలు సక్రమంగా సకాలం లో అందించకుండా ఉండటమే కాకుండా యూనిఫాం మరియు సేఫ్టీ వస్తువులు అందించటం లేదని,వేతనాలు తో కూడిన నెలవు దినాలు అమలు చేయటం లేదని అన్నారు. కావున థర్డ్ పార్టీ మ్యాన్ పవర్ ఏజెన్సీ ను రద్దు చేసి జి.సి.సి. పెట్రోల్ బంక్ లలో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని జి.సి.సి. ఉద్యోగులుగా పరిగణం లోకి తీసుకోవాలని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే బంక్ ఉద్యోగుల డిమాండ్స్ అమలుకై ఏఐటీయూసీ ఆధ్వర్యం లో ఉద్యమాలు చేయటానికి సంసిద్ధం అవుతామని తెలిపారు. ఈ సమావేశం లో యూనియన్ ఉపాధ్యక్షులు మత్స్య రాజు,శ్రీకాంత్, సహాయక కార్యదర్శి మోహన్,కోశాధికారి శ్రీకాంత్,యూనియన్ నాయకులు రమేష్,మోహన్ పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమ అందించడమే కూటమి లక్ష్యం

## ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఎన్నికల హామీలను అమలుచేసి నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకే దక్కుతుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు తాళ్లపూడి మండలం గజ్జరంగ్రామంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని బుధవారంనిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకుకూటమి ప్రభుత్వ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ, పథకాలు ప్రజలకువివరించి కరపత్రాలను అందచేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సత్వరం పరిష్కారం చేయాలని ప్రభుత్వ అధికారులను సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై ఆరా తీశారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు.. రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకునరు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలను వంచించాడన్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మ ఒడి అని చెప్పి కేవలం ఒక్కరికే అందజేసి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు అందజేశామన్నారు. 4వేలకు ఫించనును ఒకే సారి పెంచారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం పథకాలపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తొందర్లోనే రైతులకు అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ప్రవేశపెడతారని అన్నారు పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 కార్యక్రమాన్నిచంద్రబాబు ఏర్పాటు చేసి, దానిపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ఏడాది పాలనలో సూపర్‌సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలయ్యాయని, త్వరలోనే మరికొన్ని హామీలు అమలు కానున్నాయన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు అనపర్తి ప్రసాద్ స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పూల స్తంభాలు కాదు విద్యుత్ స్తంభాలకు ముళ్ళతీగలు


**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



విద్యుత్ స్తంభాలకు ముళ్ళపోదలు అల్లుకుంటే తొలగించాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ముళ్ళ పొదలతో విద్యుత్ స్తంభాల దర్శనమిస్తున్నాయి. రహదారి గుండా వెళ్లే వారికి విద్యుత్ స్తంభాలను చూస్తుంటే పార్కులలో స్తంభాలు ఏర్పాటు చేసి అందమైన తీగలు పూల తీగలు అల్లించినట్లు దర్శనమిస్తున్నా యంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. విద్యుత్ తీగలకు ముళ్ళపదలు పాకడం వల్ల వాటిని తాకిన పశువులు మేకలు, మను షలకు విద్యుత్ శాఖ ఇస్తున్న సంఘటనలు కోకొల్లలు. అయినప్పటికీ విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ స్తంభాలకు అల్లుకున్న ముళ్ళ పొదలను తొలగించడంలో నిర్లక్ష్యం వహించడం వెనక ఆంతర్యం అంత చిక్కడం లేదు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం గవరవరం రోడ్డు మార్గాన విద్యుత్తు స్తంభాలకు ముళ్ళ పొదలు పాకడంతో కరెంటు పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు. రోడ్డు మార్గాన్ని వెళ్లే పశువులు దారిలో వెళ్లే చిన్నారులు పొదల దగ్గరకు వెళితే కరెంట్ షాక్ కొట్టే అవకాశాలే అధికంగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారుల స్పందించి తక్షణమే ముళ్ళ పొదలను తొలగించే చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతాలు కోరుతున్నారు.

# అప్పలరాజు పురం చీడికాడ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ కట్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



ఆగస్టు 1న చీడికాడ, అప్పల రాజుపురం 33 కెవి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏ ఈ ఎన్ వెంకట్రావు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ లైన్ల దిగువన ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపునకు గాను ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. తురువోలు, అర్జునగిరి, పెదగోగాడ, చెట్టుపల్లి, చుక్కపల్లి, జి కొత్తపల్లి, వరాహపురం, తుని వలస, అడవిల అగ్రహారం, జైతవరం, బైలపూడి, బీ సింగవరం, అప్పలరాజుపురం, కండివరం, వి బి పేట, సిరిజాం, మంచాల, కోనాం, గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు. ఈ గ్రామాల్లో ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు

# బహిరంగ మద్యపానం నిషేధానికి కృషి -ఎస్సై సతీష్

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**



బహిరంగంగా మద్యపానం సేవిస్తే చర్యలు తీసుకోక తప్పదని చీడికాడ ఎస్సై బి సతీష్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఆయన మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి బహిరంగంగా మద్యపానం సేవిస్తున్న వారిపై రెండు కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ ప్రదర్శన మద్యం సేవిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపిన, అక్రమంగా మద్యం విక్రయించిన, చర్యలు తప్పవన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# భవిష్యత్ సోలార్‌దే!

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తు న్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరి శోధ నలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకా రమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తి తో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరి శోధ నలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయ త్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చు కోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్ధతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అంది తేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజా నికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయో గించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అను బంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహ నాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగు తోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచి నీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకు మించిన అభివృద్ది మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారు లకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవ కాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయి తీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తు న్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహ నాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గా రాల విడు దల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీ కరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారి శ్రామిక వాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టు బడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగా వాట్ల విద్యుత్ తయారు చేయ నుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహ నాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలక నుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యా వరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరి శ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈ యూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరి శ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్ ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# రష్యాలో భారీ భూకంపం

-రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదు-సునామీ హెచ్చరికల జారీ

-రష్యా తీరంతో పాటు, జపాన్‌పైనా ప్రభావం-అత్యవసర హెచ్చరికలు జారీ-సైరన్ల మోతతో వీధుల్లోకి వచ్చిన జనం




**మాస్కో,జూలై30(నీలగిరి వార్త):**

రష్యాలో భారీ భూకంపం బుధవారం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 8.8గా నమోదైనది. రష్యా తీరంలోని కమ్చట్కా ద్వీపకల్పంతో పాటు-జపాన్‌కు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. 3 మీటర్ల ఎత్తులో అలలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అమెరికాలో 2011లో సంభవించిన తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద భూకంపం అని అధికారులు పేర్కొన్నారు. సముద్ర తీర ప్రాంతాల ప్రజలు అలర్ట్‌గా ఉండాలని రష్యా ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. భూకంపనాలకు ప్రజలు భయాందోళనతో వీధుల్లోకి పరుగులు తీశారు. ఇళ్లలోని క్యాబినెట్‌లు కూలిపోవడం, అద్దాలు విరిగిపోవడం, రోడ్లపై నిలిపిన కార్లు ఊగడం వంటి సిసి టివి ఫుటేజీలు విడుదల అయ్యాయి. ఈ నెలలో రష్యాలో అనేక భూకంపాలు సంభవించాయి. జూలై 20న రష్యాలో ఒక గంటలోపు ఐదు భూకంపాలు సంభవించాయి. భూకంప తీవ్రతకు పసిఫిక్ మహాసముద్ర తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. తూర్పు జపాన్ లో రైల్వే సర్వీసులు నిలిపివేశారు. అమెరికా, ఫిలిపీన్స్, ఈక్విడార్ లకు సునామి హెచ్చరికలు జారీ చేశారు. కాలిఫోర్నియా నుంచి వాషింగ్టన్ వర్క్ సముద్ర తీర ప్రాంతాల్లో అలర్ట్ జారీ చేశారు. యుఎస్ జియోలాజికల్ సర్వే భూకంప వార్తలను ధృవీకరించింది. భూకంపం వలన ఆయా దేశాల ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యానికి తీవ్ర అంతరాయం కలిగింది. రష్యా తీరంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 8.8గా నమోదైంది. జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈక్రమంలోనే రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంతో పాటు- జపాన్‌కు కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ హెచ్చరికలు చేసిన కొద్దిసేపటికే రష్యా, జపాన్‌లను సునామీ తాకింది. జపాన్‌లోని నాలుగు పెద్ద దీవులకు ఉత్తరాన ఉన్న హక్కైడో నుంచి దాదాపు 250 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన ఎలాంటి సమాచారం తెలియలేదు. భూప్రకంపనల నేపథ్యంలో పెట్రోపావ్లోవ్స్క్- కామ్చాట్స్కీ నగరంలోని భవనాలు కంపించాయని రష్యా మీడియా తెలిపింది. దీంతో భయభ్రాంతులకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు పేర్కొంది. కామ్చాట్స్కీ ప్రాంతంలో విద్యుత్, సెల్‌ఫోన్ సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు- వివరించింది. అత్యవసర సేవల కోసం ఒక టాస్క్‌ఫోర్స్ టీంను ఏర్పాటుచేసినట్లు- జపాన్ ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రకంపనలకు సంబంధించిన తీవ్రతను తెలిపే వీడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే ఈ స్థాయిలో భూకంపం రావడం 2011 తర్వాత మళ్లీ ఇప్పుడే. సునామీ హెచ్చరిక సైరన్లు మోగడంతో భయాందోళనకు గురైన ప్రజలు నివాస ప్రాంతాలను వీడుతున్నారు. స్థానిక గవర్నర్ వాలెరీ లిమారెంకో ప్రకారం.. సునామీ మొదట రష్యాలోని కురిల్ దీవులలోని ప్రధాన స్థావరమైన సెవెరో-కురిల్స్క్ తీర ప్రాంతాన్ని తాకింది. ఇక్కడి ఓడరేవు మునిగిపోయింది. ఈ ప్రాంతంలో దాదాపు 2వేల మంది ప్రజలు నివసిస్తున్నారని రష్యా అత్యవసర మంత్రిత్వశాఖ తెలిపింది. వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు- వెల్లడించింది. సఖాలిన్ ద్వీపంలోని నివాసితులను ఖాళీ చేస్తున్నామని, అత్యవసర సేవలు పూర్తిసామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్థానిక రష్యన్ అధికారి తెలిపారు. ఇక, సునామీ కారణంగా జపాన్‌లో 3 మీటర్ల వరకు అలలు ఎగసిపడుతున్నాయని అక్కడి వాతావరణ శాఖ తెలిపింది. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఎవరూ సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న



**న్యూఢిల్లీ,జూలై30(నీలగిరి వార్త):**

నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

---------------

# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

## (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,జూలై30(నీలగిరి వార్త):**

పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం





**నేలకొండపల్లి : నీలగిరి వార్త ప్రతినిధి ( ఖమ్మం)**

పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. “కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది” అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. “ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

## పోస్టర్ ఆవిష్కరించిన వన్ టౌన్ సీఐ మోతిరామ్, 2 టౌన్ సీఐ సోమ నర్సయ్య

**నీలగిరి వార్త/జులై 30/నల్గొండ జిల్లా ప్రతినిధి:శంకర్**

చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ కోరారు. చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ను బుధవారం సాయంత్రం వన్టౌన్ సీఐ మోతిరామ్, 2 టౌన్ సీఐ సోమ నర్సయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారని ప్రధానంగా గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సెల్ఫోన్లో ఆయా యాప్ లలో బెట్టింగ్ వేసి డబ్బులను పోగొట్టుకుంటున్నారని తీరా అవమానాలు భరించలేక ప్రాణాలు తీసుకుంటున్నారని చెప్పారు. యువత చెడు అలవాటకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 31న యువ చైతన్య సైకిల్ యాత్ర మిర్యాలగూడ మండలానికి చేరుకుంటుందని ఆయా గ్రామాలలో పర్యటించి రాత్రి మిర్యాలగూడలో బస చేస్తుందని తెలిపారు. ఆగస్టు 2వ తేదీన మిర్యాలగూడలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సభకు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. వన్టౌన్ సిఐ మోతీరా మాట్లాడుతూ యువతలో చైతన్యం తీసుకొచ్చేందుకు డివైఎఫ్ఐ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుల్లో క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆశీర్వాదం,వదుద్ నాగేంద్రప్రసాద్, బాబునాయక్,, పల్లా భిక్షం, వధుద్, నాగరాజు, మోహన్,తదితరులు ఉన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మద్దిరాల నీలగిరి వార్త జూలై 30**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొనతం మల్లయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది బుధవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మల్లయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వల్లపు మల్లయ్య పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ మట్టి పెల్లి లింగయ్య ఇంద్రమ్మ కమిటీ మెంబర్ భాష బోయిన నాగయ్య మద్దిరాల మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దండెంపల్లి ఉమేష్ గజ్జి యాకయ్య భూతం చలం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ వైద్య కళాశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## -రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్థు

**తాండూరు, జూలై 30 :**

ప్రభుత్వ వైద్య కళాశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్థు అన్నారు. బుధవారం తాండూర్ లో కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ల తో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల కు సంబంధించిన మ్యాపు ను పరిశీలించి, అన్ని రూము లకు సీరియల్ నెంబర్లు వేయాలని, సిసి రోడ్డు, క్యాంపౌండ్ వాల్, సి సి టి వి లు ఏర్పాటు, సెక్యూరిటీ రూమ్ ఏర్పాటు, వాటర్, లైట్స్, అన్ని మౌలిక సౌకర్యాలతో ఒక వారము వరకు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రతి రూమును, ప్రతి వార్డు ను తిరిగి అక్కడి సిబ్బంది తో మాట్లాడారు. రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటలో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఐ సి యు, దయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను, గొంతు, చెవి, ముక్కు సంబంధించి ఓ పి లను, ఆప్టమాలాజీ. ఆర్థోపెడిక్, బ్లడ్ బ్యాంక్, డెంటల్, ఐ సి. యు, ఆసుపత్రి లో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది తో ఎంత కాలం నుండి పని చేస్తున్నారు, మీకు ఇంకా ఏవైనా పరికరాలు అవసము న్నాయా అని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందు బాటు లో ఉండాలని ఆదేశించారు. శాని టేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓపి ని తనిఖీ చేశారు. మందుల రూమును పరిశీలించి అవసరమైన మందులను అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా మాత, శిశు ఆరోగ్య కేంద్రం ను సందర్శించి పరిశీలించారు. వివిధ విభాగా ల కు సంబందించిన గదులను



పరిశీలించారు. రోజుకు ఎంత మంది గర్భిణీ స్త్రీ లు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తు న్నారా, సరిపోను మందులు అందు బాటులో ఉన్నాయా, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని, అధి కారులకు ఆదే శించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత తహసీల్దార్ తార సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ ఇఇ ఉమేష్,సంబంధిత అధికారులు, డాక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన డిక్కీ నుంచి నగదు చోరీ

**దేవరకొండ నీలగిరి వార్త**

పట్టణ కేంద్రంలోని స్థానిక సాగర్ రోడ్డులో గల జేబీ కాలనీలోని నాగార్జున గ్రామర్ హైస్కూల్లో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం డిక్కీ నుంచి నగదు చోరీ జరిగిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ కు చెందిన ముదిగొండ రాము తన ద్విచక్ర వాహనంపై నాగార్జున గ్రామర్ హైస్కూల్లో ఉన్న తన మిత్రుడిని కలవడం కోసం పాఠశాల లోపలికి వెళ్లి తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి మిత్రుడితో మాట్లాడి రావడానికి వెళ్లగా ఈ సమయంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి ఆ ద్విచక్ర వాహనంలో ఉన్న 1,93 వేల రూపాయలను దొంగిలించడం జరిగిందని ఈ విషయంపై బాధితుడు ముదిగొండ రాము స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై అజ్మీరా రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఆగస్టు 1న హుజూర్ నగర్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల సూర్యాపేట జిల్లా సన్నాహాక సభను జయప్రదం చేయండి

**మునగాల ప్రతినిధి**

**నీలగిరి వార్త: జూలై 30**

మునగాల: మండల పరిధిలోని ఆకు పాముల, తాడువాయి, ముకుందా పురం, గ్రామా లలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అను బంధ సంఘాలరాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ,సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీ ఎస్ ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, విహెచ్పిఎస్ జిల్లాఅధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ మాట్లా డుతూ, మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో భవి ష్యత్ పోరాటాలకు గ్రామస్థాయిలో అను బంధ సంఘాలను బలోపేతం చేయ డానికి ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినహామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహి ళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూ పెన్షన్ పెంచాలని ఆగస్టు 13,న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు1,న హుజూర్ నగర్ లో వికలాంగుల చేయూత పింఛన్ల దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నా మని తెలుపుతూ ఈ యొక్క సభకు పెద్దఎత్తున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపు నిచ్చారు .ఈసమావేశంలో మునగాల మండల





ఎంఎస్పి అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ ఆకు పాముల గ్రామశాఖ అధ్యక్షులు తాళ్లపాక వీరబాబు, ముకుందా పురం, తాడువాయి, గ్రామాలలో సమా వేశం ఏర్పాటు చేసి సమన్వయం చేశారు. సమా వేశంలో ఆయా గ్రామాల వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఫైలేరియా, గీత కార్మికులు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థులు మొదలైనవారు తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా వోక్స్ బోర్డ్ భూములు వేలంపాట

**నీలగిరి వార్త పాలకీడు**

పాలకీడు మండలం జాన్ పహాడ్ దర్గా భూముల విస్తీర్ణం 57 ఎకరాల 38 గుంటల భూమినీ ఈ సంవత్సరం బహిరంగ వేలం పాట కు ఆగస్టు ఆరో తారీఖు నాడు నిర్వహించబడును. ఆసక్తిగల రైతులు వేలంలో పాల్గొనవచ్చును. దీనికి సంబంధించి ఏమైనా డౌట్లు ఉంటే పాలకీడు తహసిల్దార్ నీ కలవగలరు.



File No.A/1885/2022, Date. 30. 07.2025

1. District Revenue Officer Lr No. Waqf/F2/1127/2022, Dated. 08.07.2024

2. F.No.25/Genl/NLG/Ek-Sala/2018-Z-III

| | | | | |
|---|---|---|---|---|
| 1 | పాలకీడు | 272 | 11.06 | 06.08.2025 |
| 2 | | 274 | 16.18 | |
| 3 | | 294 | 02.01 | |
| 4 | | 295 | 01.03 | |
| 5 | | 296 | .01.03 | |
| 6 | | 297 | 01.37 | |
| 7 | | 298 | 00.37 | |
| 8 | | 309 | 11.07 | |
| 9 | | 310 | 01.00 | |
| 10 | | 311 | 11.29 | |
| | | | 57.38 | |

Tahsildar Palakeedu Mandal Suryapet Dist.

## నూతన ఆహార భద్రత కార్డు అందించిన ఎమ్మెల్యే

### నూతన రేషన్ కార్డు అందుకున్న జిల్లేపల్లి గ్రామ మహిళ

### సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ ఆహార భద్రత కార్డే ప్రమాణికం కావడంతో అనేక సంవత్సరాలుగా ఎదురుచూసిన పేదల ఆహార భద్రత కార్డు తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అందించి పేదవారికి సన్నబియ్యాన్ని అందించడంతోపాటు భవిష్యత్తులో అన్ని సంక్షేమ కార్యక్రమాలకు వర్తింప చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం జిల్లేపల్లి గ్రామానికి చెందిన గొట్టే వెంకటరమణ ( రమ్య) కు నూతనంగా మంజూరైన ఆహార భద్రత కార్డును దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు గొట్టిపాక వెంకటరమణ (రమ్య), మాట్లాడుతూ 8 సంవత్సరాలుగా ఎదురుచూసిన రేషన్ కార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి నరేష్ రెడ్డి, పోతురాజు లింగయ్య యాదవ్, సంకేపల్లి అల్వాల్ రెడ్డి, డీలర్ పున్న పద్మావతి తదితరులు ఉన్నారు.



## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు దొడ్డ పద్మ కన్నుమూత

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం ప్రతినిధి, సూర్యాపేట జిల్లా.....



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు దొడ్డా పద్మ (99) కనుమూశారు. ఇటీవల ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రి తరలించారు. హైదరాబాదులోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచారు. ఆమె స్వగ్రామం ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం అట్లప్రగడ. అట్లప్రగడ గ్రామానికి చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు దివంగత కాట్రగడ్డ రంగయ్య, అన్నపూర్ణ దంపతుల కుమార్తె దొడ్డా పద్మ. అట్లప్రగడ గ్రామం వేదికగా అనేక కమ్యూనిస్టు ఉద్యమాలలో, పోరాటాలలో పాల్గొని సుదీర్ఘ కాలం పాటు తెలంగాణ అడవుల్లో అజ్ఞాతవాసం గడిపారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో పద్మ కీలకపాత్ర పోషించారు. కొన్నేళ్లు ఆమె జైలు జీవితం కూడా గడిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) నాయకురాలుగా అనేక బాధ్యతలు నిర్వహించి పలు పోరాటాల్లో కీలకంగా వ్యవహరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో జరిగిన అనేక పోరాటాలలో పద్మ కీలక పాత్ర పోషించారు ఆమె భర్త ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, హుజూర్నగర్ మాజీ ఎమ్మెల్యే దివంగత దొడ్డ నరసయ్య అడుగుజాడల్లో నడిచిన పద్మ కమ్యూనిస్టు సీనియర్ నేతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. దొడ్డ పద్మ అకాల మరణం పట్ల పలు రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు... ఆమె అంత్యక్రియలు తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ..

## సి ఐ టి యు నుండి ఐ ఎన్ టి యు సి లో చేరిక

### సాదరంగా ఆహ్వానించిన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్.

నీలగిరి వార్త హుజూర్ నగర్

ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ సమక్షంలో వారి నివాసంలో గురువారం పలువురు ఐ ఎన్ టి యు సి లో చేరారు.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ లో సి ఐ టి యు ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బైరు బాలయ్య తో పాటు పలువురు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ సమక్షంలో ఐ ఎన్ టి యు సి లో చేరారు.ఈ సందర్భంగా యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు. కార్మికుల హక్కుల కోసం ఐ ఎన్ టి యు సి నిరంతరం పోరాటం చేస్తుందని, కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్మికుల వెన్నంటే ఉంటారని నాగన్న గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి,మండల అధ్యక్షుడు మేళ్ళచెరువు ముక్కంటి,హుజూర్ నగర్ పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు పాశం రామరాజు యాదవ్,ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య,యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు గౌడ్,యూనియన్ నాయకులు సోమగాని బాలక్రిష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ కస్తూర్బా గాంధీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

దేవరకొండ నీలగిరి వార్త



ఇంటర్ ఎంపీసీ బైపీసీ ఇంగ్లీష్ మీడియం సైన్స్ గ్రూపులో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ నిర్వహిస్తున్నట్లు కళాశాల స్పెషల్ ఆఫీసర్ వి. సావిత్రి తెలిపారు. దేవరకొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళా శాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సైన్స్ గ్రూపులో ఎంపీసీ బైపీసీ స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 2 వ, తేదీను నిర్వహించబడును కావున ఆసక్తి ఉన్న విద్యార్థినిలు ఆగస్టు 2 వ, తారీఖున సంబంధిత పత్రాల జిరాక్స్ లతో కళాశాలకు రాగలరని ఆమె తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

**-రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయం -జన సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

బీసీలకు 42% రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించేలా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని,రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టరు ఊర రామ్మూర్తి యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహావీర్ ఫుడ్ కోర్ట్ లోని మినీ ఫంక్షన్ హాల్ లో బుధవారం జన సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీలకు స్థానిక సంస్థలతో పాటు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా కుల గణనతోపాటు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానించడం హర్షణీయమని తెలిపారు. ఈ రిజర్వేషన్లను ముస్లింలకు 10 శాతం వర్తిస్తాయనే సాకుతో బిజెపి పార్టీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ బిల్లును ఆమోదించకుండా అడ్డుకోవడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో కూడా బిజెపి రథసారథులు వాజ్ పయ్, అద్వానీ, నేటి ప్రధాని నరేంద్ర మోడీ రిజర్వేషన్లపై నోరు మెదపకపోవడం విడ్డూరమన్నారు. మండల్ కమిషన్ కల్పించిన ఓబీసీలకు ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు కాకుండా నాటి నుంచి నేటి వరకు పాలకులు అడ్డుకోవడం శోచనీయమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కూడా బీసీలకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు. తమిళనాడు తరహాలో తెలంగాణ రాష్ట్రం బీసీలకు రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా కానీ బీసీల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి దాన్ని అమలు అయ్యేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా అఖిలపక్షం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం



రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర పై ఒత్తిడి తెచ్చేలా ఢిల్లీలో ధర్నా చేయాలని నిర్ణయించడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, బహుజన మహాసభ నాయకులు వెంకట్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, జై భారత్ రాష్ట్ర నాయకులు గుండు వెంకన్న, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు సందీప్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు భద్రబోయిన సైదులు, యాదవ రాజ్యాధికార సాధన సమితి నాయకులు బడుగుల నాగార్జున్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోల కర్ణాకర్, జన సమితి విద్యార్థి సంఘం నాయకులు బొమ్మగాని వినయ్, జన సేవా సమితి నాయకులు మల్లేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పొందిన తెలుగు పల్లి గ్రామ ప్రజలు

దేవరకొండ నీలగిరి వార్త

నూతన రేషన్ కార్డుల అందుకోవడం సంతోషంగా ఉందని తెలుగు పల్లి గ్రామ ప్రజలు అన్నారు. బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన రేషన్ కార్డులను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అందించారు. దేవరకొండ మండలం తెలుగు పల్లి గ్రామంలో 92 నూతన రేషన్ కార్డులను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులతో పాటు మార్పులు చేర్పులు జరిగాయని తద్వారా తమకు కార్డులు వచ్చాయని తెలిపారు. 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కార్డులు రావడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ దగ్గు యాదయ్య, మాజీ ఎంపిటిసి ఏకుల వెంకటయ్య, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## గురువారం రోజున ఎమ్మెల్యే గారి పర్యటన విజయవంతం చేయాలి: ఊటుకూరు వేమన్ రెడ్డి.

నీలగిరివార్త, కొండమల్లేపల్లి:



కొండమల్లేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమం పనులలో ఎమ్మెల్యే బాలునాయక్ గారు పాల్గొంటున్నారు. ఉదయం 10:00 గంటలకు కొండమల్లెపల్లి మండలం కొలుముంతలపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో గల బాపూజీనగర్ లో నూతనంగా నిర్మించిన డ్రింకింగ్ వాటర్ పైప్లైన్ ను ప్రారంభిస్తారు. అనంతరం 10:30 కి కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తారు. తర్వాత 10:45 గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జెబి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. 11:00 గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సాయి కృప ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కాన ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, నూతనంగా పొందిన రేషన్ కార్డు లబ్ధిదారులు, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే గారి పర్యటన విజయవంతం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి గారు తెలిపారు.

## నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమీపంలో బెల్ట్ షాపుల ను నిషేధించాలి

### గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్

దేవరకొండ నీలగిరి వార్త



నల్గొండ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సమీపంలో అనేక బెల్ట్ షాపులు (ప్రముఖంగా బెల్ట్ షాపులు) మరియు వీటికి చెందిన సిట్టింగ్ రూములు పనిచేస్తున్నాయని గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర నియమాల ప్రకారం పాఠశాలల నుండి కనీసం 100 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఉండకూడదు. పాఠశాలల సమీపంలో ఈ రకమైన దుకాణాలు విద్యార్థుల భద్రతను ప్రభావితం చేస్తాయి, ముఖ్యంగా పిల్ల అమ్మాయిలకు వేధింపులు, దూషణలు ఎదురవుతుండడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి బెల్ట్ షాపులు విద్యా వాతావరణాన్ని అడ్డుకుంటూ, విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పెడుతున్నాయి. అందువల్ల, గిరిజన సంఘం తరఫున మేము డిమాండ్ చేస్తున్నాము అని తెలిపారు .

## సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ దేవరకొండ పురపాలక సందర్శన

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పురపాలక కార్యాలయానికి సి డి ఎం ఏ జాయింట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్ బుధవారం దేవరకొండ పురపాలక కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ సురికి శంకర్ గౌడ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్ మేనేజర్ వార్డ్ ఆఫీసర్లతో కలిసి దేవరకొండ ఖిల్లా పార్కును సందర్శించారు. పార్కు మొక్కలు తదితర విషయాలను కమిషనర్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ టి పి ప్లాంటును, డంపింగ్ యార్డ్ ను సందర్శించి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 25 సంవత్సరానికి స్వచ్ఛ సర్వేక్షన్ లో రాష్ట్రంలోనే 21 ర్యాంకు దేవరకొండ మున్సిపాలిటీ సాధించినందుకు శానిటేషన్ గురించి సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదేశించిన భువన్ సర్వే పూర్తి చేసి పట్టణంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలకు వృత్తి వ్యాపార లైసెన్సులు జారీ చేయాలని, వనమహోత్సవంలో భాగంగా ఇచ్చిన టార్గెట్లను పూర్తి చేయాలని అన్నారు. మెప్మా మహిళా వీధి విక్రయ దారుల సంఘాలను ఏర్పాటు బ్యాంకు లింకేజీ ద్వారా మహిళలను బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ . రాజు, మేనేజర్ రాకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురికి శంకర్ గౌడ్, నిర్వర్మెంటల్ ఇంజనీరు శక్రు నాయక్ ,మెప్మా టిఎంసి జగమంతు ,వార్డు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బదరీ నారాయణ నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం

### ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో బదరి నారాయణ జయంతి వేడుకలు-ఘనంగా లక్ష తులసి పూజ

నీలగిరి వార్త, సూర్యాపేట:-

జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం బదరీ నారాయణ తిరునక్షత్ర వేడుకల సందర్భంగా ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సహస్రనామాలతో లక్ష తులసి పూజ నిర్వహించారు... ఈ సందర్భంగా లోకానికి అష్టాక్షరీ మంత్ర ప్రదాత అయిన నారాయణోడి పుట్టినరోజు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నదని పట్టణంలోని అష్టాక్షరి మంత్ర దీక్ష పొందిన భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహస్రనామాలతో స్వామివారికి లక్ష తులసి పూజ నిర్వహించారు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు అందజేశారు.

**నేడు సుదర్శన మహా యాగం**

నేడు శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 10 గంటల నుండి శ్రీ సుదర్శన మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.





# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

## -ఏటా హామీలే తప్ప ఆడుకునే ప్రయత్నం లేదు-వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు

**ఏలూరు,జూలై30(నీలగిరి వార్త):**

ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ది లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుతు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకు న్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేక పోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడి గించింది. ఓ దశలో ఎప్పటికిపూర్త వుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవు తోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమ వుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుం టున్నాయి.




మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన



వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# సిఎం రేవంత్‌తో మీనాక్షి భేటీ

## పాదయాత్రతో పాటు పలు అంశాలపై చర్చ

**హైదరాబాద్,జూలై30(నీలగిరి వార్త):**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు- సుదీర్ఘంగా చర్చించారు. 31వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు- 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై- ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు- ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టు-బట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

# గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

## హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు

**హైదరాబాద్,జూలై30(నీలగిరి వార్త):**

గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది. సికింద్రాబాద్, బోయిన్ పల్లి, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో ఈడీ సోదాలు చేపట్టింది. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందనే ఆరోపణలతో గతంలో ఏసీబీ కేసు నమోదు చేసింది. అనంతరం ఈడీ రంగంలోకి దిగి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకులు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. అందుకే మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. ఇప్పటికే ఈడీ అధికారులు గొర్రెల స్కీంకు సంబంధించిన పూర్తి వివరాలను కలెక్ట్ చేశారు. గొర్రెల పంపిణీ విధివిధానాలు, ప్రభుత్వ నిధుల చెల్లింపులకు సంబంధించిన వివరాలను సేకరించే పనిలో పడ్డారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో ఆర్థిక అవకతవకలు చోటు- చేసుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ తన దర్యాప్తులో గుర్తించింది.గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తొలినాళ్ల నుంచే కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి ప్రభుత్వ నిధులను దారి మళ్లించినట్లు- సమాచారం. అసలు లబ్ధిదారులకు నిధులు అందకుండా బినామీ ఖాతాల్లోకి చేరినట్టు- ఆధారాలు లభించాయి. కొంతమంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి ఆ మొత్తాన్ని అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు- ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హస్తమూ ఉందనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

# సునామతో భారీగా ఎగిసిపడ్డ అలలు

## తీరానికి కొట్టుకు వచ్చిన తిమింగలాలు

## జపాన్ తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసిన అధికారులు

**మాస్కో,జూలై30(నీలగిరి వార్త):**

సునామీ దెబ్బకు భారీ తిమింగలాలు తీరానికి కొట్టుకొచ్చి పడ్డాయి. రష్యా లో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా చుట్టుపక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకుపడ్డాయి. పసిఫిక్ సముద్రంలో పుట్టుకొచ్చిన సునామీ జపాన్‌ను కూడా తాకింది. సముద్రంలో కల్లోలం తీవ్రతకు నీటి మధ్యలో ఉండాల్సిన భారీ తిమింగలాలు తీరంలోకి విసిరేసినట్లు పడ్డాయి. జపాన్‌లోని చింబా తీరంలోని దృశ్యాలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఇప్పటికే రేడియేషన్ లీకేజీతో సమస్యాత్మకంగా మారిన ఫుకుషిమా డయాచీ అణుకేంద్రం నుంచి ఉద్యోగులను బయట సురక్షిత ప్రదేశాలకు తరలించారు. ఇప్పటికే జపాన్‌లోని పసిఫిక్ తీరంలో ఉన్న కొన్ని దీవులను సునామీ అలలు చేరుకొన్నాయి. టొకచాయ్ పోర్టులో 40 సెంటీమీటర్ల అలలు రాగా.. ఎరిమో పట్టణంలో 30 సెంటీమీటర్ల మేర అలలు వచ్చాయి. దీంతోపాటు- థోకు, కాంటో ప్రాంతాల్లో కూడా భారీ అలలు కనిపించాయి. హన్సంకిలో 30 సెంటీమీటర్ల ఎత్తున అలలు వచ్చినట్లు- ఎన్‌హెచ్‌కే పేర్కొంది. ఇషినోమొకి పోర్టులో 50 సెంటీ-మీటర్ల అలలు వచ్చాయి. ఇక తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్న జపాన్ ఎయిర్ పోర్టులు కూడా సునామీ హెచ్చరికలతో అప్రమత్తమయ్యాయి. ఈశాన్య జపాన్‌లోని సెండాయ్ విమానాశ్రయాన్ని మూసివేశారు. ఈ ప్రాంతానికి వచ్చే విమానాలను దారి మరల్చారు. జపాన్ తీరంలో, 2011 మార్చిలో 9.0 తీవ్రతతో వచ్చిన శక్తిమంతమైన భూకంపం భారీ సునామీకి కారణమయ్యింది. ఆ సమయంలో సముద్ర అలలు 130 అడుగుల కంటే ఎక్కువ ఎత్తు ఎగిశాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ విపత్తులో సుమారు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్లు- అంచనా. మరో 2500 మంది ఆచూకీ లేకుండా పోయింది. 1.20 లక్షల ఇళ్లు పూర్తిగా నాశనం కాగా, 2.7 లక్షల నివాసాలు దెబ్బతిన్నట్లు- అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంటు కూడా దెబ్బతింది. దీంతో ఆ కేంద్రం తీవ్రంగా దెబ్బతిని భారీగా రేడియేషన్ లీకైంది. దీంతో కొన్నేళ్లపాటు- ఈ ప్రదేశం మొత్తం కలుషితమైంది. దీనిని శుభ్రం చేయడానికి.. కలుషితమైన నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేయడానికి సుదీర్ఘకాలం పట్టింది. మొత్తం జపాన్ వద్ద శుద్ధి చేసినట్లు- చెబుతున్న 1.34 మిలియన్ టన్నుల అణుజలాలు పోగుబడ్డాయి. వాటిని వివిధ దశల్లో శుద్ధి చేసి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి 30 ఏళ్లు పడుతుందని అంచనా. ఈ అణుజలాల్లో ట్రిటియం, కార్బన్-14 మూలకాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# స్థానిక విజయం లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

## బిసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కితేనే నెరవేనున్న లక్ష్యం

## పార్టీలో ఉత్సాహం నింపేందుకు నేటినుంచి మీనాక్షి పాదయాత్ర

**రంగారెడ్డి,జూలై30(నీలగిరి వార్త):**

బిసి రిజర్వేషన్లు ప్రకటించినా..రాష్ట్రపతి ఇంకా ఆమోదించలేదు. దీనిపై కేంద్రాన్ని నిందిస్తూ కాంగ్రెస్ ఉద్యమకార్యాచరణకు సిద్ధం అవుతోంది. ఢిల్లీలో ఆందోళన చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. 42శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. బిజెపి మాత్రం ఇది ఆమోదయోగ్యం కాదనిచెబుతోంది. అందులో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాలని చెబుతోంది. మొత్తంగా ఎవరి రాజకీయం వారిది. ఎవరి ఆలోచన వారిది. ఈ క్రమంలో ఆర్డినెన్స్ పాస్ కాకుంటే.. మావ్యూహం మాకుందని సిఎం రేవంత్ పదేపదే చెబుతున్నారు. అదేంటన్నది ఇప్పుడే తెలియదు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం స్థానాల్లో విజయం సాధించాల్సిందేనని పట్టుదలతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు సందేశాలు వెళ్లాయి. మరోవైపు ఏఐసిసి నాయకురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ జూలై31 గురువారం నుంచి పాదయాత్రకు సిద్ధం అవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టు-కుని ఈ నెల 31 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకూ తొలి విడత పాదయాత్ర, పల్లె నిద్ర, శ్రమదానం చేయడానికి త్రిముఖ వ్యూహాన్ని ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే క్వార్టర్‌లో సమావేశమయ్యారు. పది ఉమ్మడి జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జిలు, పార్లమెంటు వారీగా నియమితులైన ఇన్‌ఛార్జిలుగా నియమితులైన ఉపాధ్యక్షులు, పిసిసి ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. పాదయాత్రలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, జన సమీకరణ, భారీ ఏర్పాట్లు-, పెద్ద ఎత్తున కార్యకర్తల సమావేశం ఏర్పాటు- చేయడం గురించి మీనాక్షి సూచన చేశారు. ఈ నెల 31న రంగారెడ్డి జిల్లా పరిగిలో సాయంత్రం 5 గంటలకు పాదయాత్రకు ఆమె శ్రీకారం చుట్టనున్నారు. మీనాక్షి నటరాజన్‌తో పాటు- పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ నాయకులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లూ పాదయాత్రలో పాల్గొంటారు. దీనిని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే పార్టీ నాయకులను, కార్యకర్తలు ఆమె పరుగులు పెట్టిస్తున్నారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. అయితే మీనాక్షి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం ఉపయోగ పడుతుందో చూడాలి.



# ఓటిటిల ద్వారా అశ్లీలతను సహించేది లేదు

## ఇప్పటి వరకు 43 ఓటిటి వేదికలను బ్లాక్ చేసాం

## లోక్‌సభకు వెల్లడించిన కేంద్రమంత్రి మురుగన్

**న్యూఢిల్లీ,జూలై30(నీలగిరి వార్త):**

ఓటీటీ వేదికల్లో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న అభ్యంతరకర వీడియోలను కట్టడి చేయడాన్‌ఇన కేంద్రం సమర్థించింది. ఇది విచ్చలవిడిని అడ్డుకునే చర్యగా పేర్కొంది. అశ్లీలతను ప్రసరం చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా కేంద్రం చర్యలు చేపడుతోంది. అశ్లీలత, అనైతికత, హింసను ప్రోత్సహించే కంటెంట్‌ను ప్రసారం చేసే పలు ఓటీటీ వేదికలపై కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల 24 యాప్‌లు, వెబ్‌సైట్లపై నిషేధించగా.. ఇప్పటివరకు 43 ఓటీటీ- వేదికలను బ్లాక్ చేసినట్లు కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ సహాయమంత్రి డా.ఎల్.మురుగన్ లోక్‌సభకు వెల్లడించారు. అశ్లీలత, హింస, సాంస్కృతిక అంశాలపై సున్నితమైన కంటెంట్‌ను నియంత్రించేందుకు చట్టపరమైన, నైతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన చర్యల్లో భాగంగానే 43 ఓటీటీ- ప్లాట్‌ఫారమ్‌లను నిషేధించినట్లు- పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించేలా ప్రసారం చేస్తున్న 43 ఓటీ-టీలపై సంబంధిత మంత్రిత్వశాఖలతో సంప్రదింపుల అనంతరం నిషేధం విధించినట్లు- తెలిపారు. ఓటీ-టీ- యాప్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు తాము ప్రసారం చేసే కం-టె-ంట్‌పై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఓటీటీ- వేదికలు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను ప్రసారం చేయరాదని తెలిపారు. ప్రసారం చేసే కంటెంట్‌ను వయస్సు ఆధారంగా వర్గీకరించాలని సూచించిన మంత్రి.. ఇది ఐటీ- చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారమే జరగాల్సి ఉంటుందన్నారు. పిల్లల వయస్సుకు తగని రీతిలో ఉన్న కంటెంట్‌ను నియంత్రిం చేందుకు తగిన రక్షణ చర్యలు, యాక్సెస్ నియంత్రణ చర్యలను అమలు చేయాలని ఆయా వేదికలకు సూచించారు.

# నూతన ఎస్సై సంజీవ రెడ్డి కి సన్మానం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 30:**




గట్టుప్పల్ మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎం సంజీవరెడ్డిని బుధవారం జర్నలిస్టులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా వేరువేరుగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకె లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం ఉంటుందని ఎస్సై తెలిపారు. సన్మానించిన వారిలో టీయూడబ్ల్యూజె 143 మండల అధ్యక్షులు వర్కాల అశోక్, చెరుపల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు తలారి సాయిలు, జిల్లా నాయకులు బరిగల లింగయ్య, మండల గౌరవ అధ్యక్షులు బరిగెల లక్ష్మయ్య, గ్రామ శాఖ అధికార ప్రతినిధి ఖమ్మం శ్రీనివాసు, వెల్మకన్నె గ్రామ శాఖ అధ్యక్షులు భీమనపల్లి శంకర్, అంతంపేట అధ్యక్షులు మాతంగి నరేందర్, బరిగల కృష్ణయ్య, సురిగి రాములు తదితరులు ఉన్నారు.

# పేదల గుడిసెలను కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్!

### రాష్ట్ర నాయకుడు చుంచు రాజేందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మండలంలోని మొగిలిచర్ల శివారులో గల పోగుల ఆగయ్య నగర్ లో మునిసిపల్, పోలీస్ అధికారులుఎలాంటి నోటీసు లు ఇవ్వకుండా పేదల గుడిసెలను కులగొట్టటం జరిగిందని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్య తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం గుడిసెలు కూల్చివేసిన సంఘటన స్థలాన్ని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమంగా గుడిసెలను కూల్చిపోవడం వలన పేదలకు పప్పు, ఉప్పు, వస్త్రాలు, బీరువా పదివేల రూపాయల నగదుతో పాటు,లక్షల ఆస్థి నష్టం జరిగిందన్నారు. ఈ గుడిసెల పక్కన అధికార పార్టీ నాయకులకు చెందిన విలువైన భూములు ఉండడం చేత అధికారులు కబ్జాదారులకు అధికారం పార్టీ నాయకులకు మద్దతుగా గుడిసవాసులను ఖాళీ చేయాలని బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తూ,గుడిసెలను తొలగించడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య శారద వెంటనే గుడిసెలను సందర్శించాలని బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.అలాగే ఆ ప్రదేశంలో పేదలకు పక్క గృహాలు నిర్మించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, చుంచు రాజేందర్, కలకోటి మహేందర్,చాపర్తి కుమార్ గాడ్గే, పోత సునీత,మాదాసి సుదర్శన్, సొసైటీ చైర్మన్ దొంగల రమేష్, గుడివాసులు గాజు కళమ్మ,గణిపాక రేణుక,రజిత, సప్న,కవిత,సరోజన,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ జంక్షన్ల పై వెంటనే మెషిన్ ఏర్పాటు చేయాలి.

**-నగర మేయర్ గుండు సుధారాణి.-వరంగల్ నగరంలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పలు డ్రైన్ల పరిశీలన**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మురుగు కాలువల జంక్షన్ లపై వెంటనే మెష్ లు ఏర్పాటు చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధా రాణి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పుర పాలికల్లో చేపడుతున్న 100 రోజుల కార్య క్రమాల్లో భాగంగా బుధవారం సంబంధిత అధికారులతో కలిసి వరంగల్ పట్టణం లోని పలు మురుగు కాలువల జంక్షన్ లను,మురుగునీరు నిలిచే ప్రాంతా లను మేయర్ గుండు సుధారాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ పట్టణంలోని బట్టల బజార్ , కృష్ణ కాలనీ, పోచమ్మ మైదాన్, కాశిబుగ్గ, డి మార్ట్ ముందు, చార్బోలి, ఎల్లమ్మ టెంపుల్ దగ్గర ప్రాంతాల్లో మురుగు కాలువల జంక్షన్ లను, మురుగు నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 100 మురుగు కాలువ జంక్షన్ ఉన్నాయని, వాటిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మెష్ ఏర్పాటు చేయడంతో పాటు డ్రైన్ వరద నీరు సాఫీగా వెళ్లేలా ప్రతిరోజు శుభ్రం చేయాలన్నారు.ఐసీసీసి కు మ్యాపింగ్ చేసి, క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలన్నారు. మురుగు కాలువలపై కల్వర్టులు లేని చోట తక్షణమే నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేయర్



వెంట సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి,ఈఈ శ్రీనివాస్, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, డిఈ లు, ఏఈలు సానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రావణమాస బోనాల కు అంకురార్పణం. అమ్మవారికి మొదటి బోనంగా కుమ్మరి కులస్తుల బోనం నివేదన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం శ్రావణమాసం సందర్భంగా వరంగల్ నగర పరిధిలోని 40 డివిజన్లో శ్రావణమాసంలో అమ్మవారికి మొదటి బోణంగా కుమ్మరి కులస్తులు నివేదించడం ఆనవాయితీ . ఇందులో భాగంగా బుధవారం 40వ డివిజన్ పరిధిలోని కుమ్మరీ కులస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రావణమాసంలో రెండో వారం నుండి ఇతర కులస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆవునూరి బిక్షపతి ఆవునురి రాము ఆవునూరి రామ్మూర్తి గౌర అధ్యక్షుడు ఆవునూరి నాగరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఆవు నూరి ఐలేష్ అవునూరి రామన్న కందికొండ కుమార్ ఆవునురి భాస్కర్ ఆవునూరి రాము చెల్ పూరి రమేష్ కట్కూరి రాజేష్ ఆవునురి చిన్నరాజు అవును యాదగిరి శివసత్తుల తో పాటు స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి బత్తిని అఖిల్ బత్తిని వసుంధర తదితరులు పాల్గొన్నారు.





# కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తున్న మోడీ సర్కార్.






**-కమ్యూనిజం ప్రపంచ వ్యాప్త సిద్ధాంతం అంతం చేయలేరు.**

**-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

**-వరంగల్ లో సీపీఐ ద్వితీయ జిల్లా మహాసభలు ప్రారంభం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ కార్పొరేట్ వర్గాలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్నదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సీపీఐ ద్వితీయ మహా సభలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా చాడ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోడీ పాలనలో అంబేద్కర్ అందించిన రాజ్యాం గాన్ని అమలు చేయకుండా ప్రజాస్వామ్యం గొంతునొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. గడిచిన 11 ఏళ్లుగా ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ముందుకు సాగుతున్నారని విమర్శించారు.ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని,వేల కోట్ల రూపాయలను బ్యాంకులకు ఎగ్గొట్టిన వారు బీజేపీతో అంటగాగు కున్నారని విమర్శించారు. రాజ్యాం గంలో పొందుపరిచిన అంశాలను తుంగ లో తొక్కుతూ రచయితలను, కవులను, కళాకారులను, విద్యావేత్తలను అణిచివేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను మంటగలుపు తున్నారని, నిరుద్యోగం, ఆకలి, దారిద్రం నిరంతరం పెరుగుతూ పేదలకు విద్య, వైద్యం అందక ప్రజలు ఆందోళన కు గురవుతున్నా కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం ఆదివాసీలను హత్య చేస్తున్నదని, కమ్యూ నిస్టులను అంతం చేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు.మావోయిస్టులపై చేపట్టిన మారణకాండను నిలిపివేయాలని సీపీఐ మొదటి నుండి పోరాడుతున్న దని అన్నారు. కమ్యూనిస్టులను అంతం చేయలేరని, కమ్యూనిజం ప్రపంచ వ్యాప్త సిద్ధాంతం అని చెప్పారు. కమ్యూనిస్టులు అన్ని దేశాలలో ఉన్నారన్న విషయం రాష్ట్రంలో బీజేపీ అధ్యక్షుడు రామ్ చందర్ రావు గుర్తెరగాలని, అసలు కమ్యూ నిస్టులకు బద్ధ శత్రువే బీజేపీ అని అన్నారు. పేదలు, దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని, వామపక్షాల దారులు వేరైనా గమ్యం ఒకటేనని, రాజ్యాంగాన్ని,ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు వామపక్ష ప్రగతిశీల శక్తులు కలిసి ముందుకు సాగాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని ఆయన అన్నారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమి స్తామని చెప్పారు. రానున్న రోజులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలుచేయాలని పోరా టాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కండి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ వరంగల్ జిల్లా సమగ్రా భివృద్ధి కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు వరంగల్ అబ్బాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలం అయిందని చెప్పారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ రాలేదని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పనులు పూర్తి కాలేదని చెప్పారు. వరంగల్ జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసిన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలో సీపీఐ భారీ ప్రదర్శన సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభల సందర్భంగా వరంగల్ నగరంలో బుధవారం భారీ ప్రదర్శన నిర్వహించారు. శివ నగర్ లోని సీపీఐ కార్యాలయం తమ్మెర భవన్ నుండి వరంగల్ చౌరస్తా మీదుగా పోచమ్మ మైదాన్ వరకు ప్రదర్శన కొనసాగింది. ఈ ప్రదర్శన,అనంతరం జరిగిన సభలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర నాయకులు టి. వెంకట్రాములు, సిరబోయిన కరుణాకర్, పంజాల రమేష్, సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి,పల్లె నర్సింహా, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, అక్కపెల్లి రమేష్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, సంగి ఎలేందర్, గుండె బద్రి, ఆరెల్లి రవి, కె. చెన్నకేశవులు, జి. మునీశ్వర్, దామెర క్రిష్ణ, వి. శంకరయ్య, ఎండి. ఖాసీం, కుమారస్వామి, ఎండి. ఖాసీం, రాజు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో లబ్దిదారులను కలెక్టర్ నేరుగా కలిసి, వారు నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.

ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రావెల్ ఇసుక సిమెంట్ ఐరన్ ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇందిరమ్మ లబ్ధిదారుల కొనుగోలు చేయాలని, మేస్త్రీలకు అధిక ధర చెల్లించకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం అదే గ్రామంలో గొర్రెలు మేకలకు పశు సంవర్ధక శాఖ ద్వారా వేస్తున్న బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో బ్లూ టంగ్ వ్యాధి నివారణకు టీకాలు వేయడం తప్పనిసరి అని అన్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, మండలాల వారీగా టీకాలు వేసేందుకు ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ నెల 29 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు బ్లూ టంగ్ (నీలి నాలుక) టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించి జిల్లావ్యాప్తంగా 1.58 లక్షల గొర్రెలు, మేకలకు టీకాలు వేయడం జరుగుతున్నదని తెలిపారు.గొర్రెల పెంపకదారులు ముందస్తుగా వ్యాధి ప్రబలకుండా ఈ టీకాలు వేయించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం గ్రామాల్లో పారి శుధ్యం నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, పశు వైద్య అధికారి శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోయపాటి

### -ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్-పూర్తిస్థాయి కమిటీకి ఈ నెల 3న ఎన్నికలు

### -ఎన్నికల సంఘం అధికారి కొత్తా వెంకటేశ్వరరావు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, జులై 30:** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సంఘానికి ఎన్నికలు నిర్వహించ వలసి ఉన్నది. అయితే కమిటీ సభ్యులు ముందుగా సమావేశమై అధ్యక్షు లతో పాటు రెండవ ఉపాధ్యక్షులు, మొదటి రెండవ సహాయ కార్యదర్శిలు, కోశాధి కారి పదవులతోపాటు ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ఆయన బుధవారం పత్రికలకు విడుదల చేశారు. అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి, రెండవ ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్, మొదటి సహాయ కార్యదర్శిగా షేక్ మస్తాన్ వలి, రెండవ సహాయక కార్యదర్శిగా మహమ్మద్ హలీం, కోశాధికారిగా చంద్ర సీతారాంలను, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ సైదులు, కల్లట్లవల్లి వెంకన్న, గుమ్మడి శ్రీనివాస్, పల్స సైదులు, పోటు వెంకటేష్ భూక్య కృష్ణ, మహమ్మద్ ఇజహార్, ముప్పారపు ఉపేందర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పదవులకు ఈ నెల 3వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి ఉపాధ్యక్ష పదవికి తేజావత్ వీరన్న పొట్లపల్లి సవరయ్యలు, ప్రధాన కార్యదర్శి ప్రాథమిక కొమ్ము మధు కుమార్ దగ్గు శ్రీనివాసరావు షేక్ జానీ బాబు సుంకి సుందరయ్య లు పోటీపడుతున్నారు. వీటికి సంబంధించిన ఎన్నికలు ఈ నెల 3వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించ నున్నట్లు ఎన్నికల అధికారి కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు. లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించను న్నామని ఆయన తెలిపారు.



ధ్రువీకరణ పత్రాలను అందజేసిన కొత్తా

ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పట్టణ లారీ యజ మానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బోయ పాటి కృష్ణకుమారి రెండవ ఉపాధ్య క్షులు బాల్తు శ్రీనివాసులకు కమిటీ సభ్యులకు ధృవీకరణ పత్రాలను వెంకటేశ్వర రావు అందజేశారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**-ఐనవోలు మండలం మరియపురంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ విద్యార్థుల అభ్యసన సామర్థ్యా లను పెంపొందించే విధంగా బోధన సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.

బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మరియపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలోని మూడు, ఐదో తరగతి విద్యార్థులను, ఉన్నత పాఠశాలలోని తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను గణితానికి సంబంధించిన అంశాలను కలెక్టర్ అడగగా విద్యార్థులు సమాధానమిచ్చారు. విద్యార్థులతో పాఠ్యాంశం పఠనం చేయించారు. బోధన అంశానికి సంబంధించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించేందుకు బోర్డుపై రాయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా పద్ధతిని కలెక్టర్ గమనిం చారు. పాఠశాలలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారు చేసే వంటగదిని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని వంట కార్మికులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు.

అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఐనవోలు మండలం సింగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యను చదువుతున్న చిన్నారుల సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న చిన్నారుల తల్లులు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామానికి చెందిన ఎంతమంది చిన్నారులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారని అంగన్వాడి



టీచర్, స్థానికులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య అందుతుందని, గ్రామానికి చెందిన ఐదేళ్ల లోపు చిన్నారులు పూర్వ ప్రాథమిక విద్య అభ్యసించేందుకు అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని సూచిం చారు. పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో నర్మద, ఎంఈవో ఆనందం, ప్రధానో పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ కు సర్వం సిద్ధం-వరంగల్ సీపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ పిటిసి వేదికగా రేపటి నుండి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 నిర్వహణకు సర్వం సిద్ధమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. డ్యూటీ మీట్ ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణ ఇక్కడికి వచ్చిన అతిధులకు వసతి భోజన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## కలెక్టర్ ను కలిసిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యపాల్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రావణ మాసంలో జరుగు మడేలయ్య జాతర ఏర్పాట్ల చేయాలని

**40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కు వినతి పత్రం.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాటుకు కృషి చేస్తానని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బుధవారం రోజున ఉర్సు కరీమాబాద్ ప్రాంతంలోని రజకులు మడే లయ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యం కోసం ఉర్సు రంగసముద్రం వద్ద గల మడేల్ అయ్యాదేవాలయం వద్ద గ్రౌండ్ను చదును చేసి మొరం పోయాలని దేవాలయమునకు రంగులు వేయాలని పారిశుద్ధ పనులు చేపట్టాలని కార్పొరేటర్ మరుపల్ల రవికి వినతిపత్రం ఇచ్చినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ మడేల్ అయ్యా దేవాలయం వద్ద ఎగుడు దిగుడుగా ఉన్నందున సమాంతరం కావడానికి మేయర్ గుండు సుధారాణి అధికారుల దృష్టికి తీసుకు వస్తానని తెలిపినారు దేవాలయమునకు మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రంగులు వేయిస్తానని వారికి తెలిపినారు వినతి పత్రం ఇచ్చిన వారిలో రజక సంఘం నాయకులు రాముల బాబు రాముల సదానందం రాముల మల్లేశం కొండమీది యాదగిరి కొండమీద మురళి కొత్తకొండ శంకర్ రాముల యాదగిరి రాముల కృష్ణ రాముల సాంబమూర్తి నెల్లుట్ల రమేష్ నెల్లుట్ల సాంబమూర్తి కొత్తకొండ చింటూ బసవరాజ రాజు బసవరాజ్ బిక్షపతి బసవరాజు రమేష్ రాముల శ్రీనివాసులు ఉన్నారు.



## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**

**ఐనవోలు తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి ఫైళ్ళు, రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్.**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్, ఆర్ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రావణమాసం శ్రీ పోచమ్మ తల్లికి తొలి బోనం సమర్పించిన. కుమ్మరి కులస్తులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

27వ డివిజన్ గోవిందరాజుల గుట్ట ప్రాంతంలోని ఓరుగంటి వారు స్టేషన్ రోడ్ లోని శ్రీ పోచమ్మ ఆలయానికి పెద్ద ఎత్తున డప్పు సప్పులతో వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు, దీనికి స్థానిక కార్పొరేటర్ చింతాకు అనిల్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ఉత్సవాలను ప్రారంభించినారు, శ్రావణమాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకుని బోనాల పండుగ సందర్భంగా నగర ప్రజలకు మహిళా మణులకు శుభాకాంక్షలు తెలియజేసినారు, అమ్మవారి చల్లని చూపు మన అందరిపై ఉండాలని అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో ప్రజలందరూ ఉండాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జారితి రమేష్, కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాష్, సాగర్, బజరంగ్, కుమ్మరి కుల పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ పెద్దమ్మ ఆలయాన్ని కూల్చడం

**రాష్ట్రవ్యాప్తంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయటమే:**

**లింగంపేట్ బిజెపి నాయకులు.**

నీలగిరి వార్త

లింగంపేట బిజెపి మండల పార్టీ ఆఫీసులో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది హైదరాబాద్ బంజారాహిల్స్ లో పెద్దమ్మ గుడిని కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై పక్షపాత ధోరణితో వ్యవహరించడమేనని లింగంపేట బిజెపి మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతి కుమార్అన్నారు.బఫర్ జోన్లో ఉన్న ఎంఐఎం పార్టీ ఫాతిమా కళాశాలను హైడ్రా కూల్చకుండా ఈ రేవంత్ రెడ్డి సర్కార్ అడ్డుకుంటే మరి ఈరోజు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పెద్దమ్మ ఆలయాన్ని కూల్చడం హేయమైన చర్యఅని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎం పార్టీ అసరుద్దీన్ అక్బరుద్దీన్ లకు కొమ్ము కాస్తుంది అనడానికి ఇదొక నిదర్శనం కాలేజీలో పిల్లల భవిష్యత్తు ఇబ్బంది అవుతుందని కాలేజ్ ని కూల్చడం మానేసినప్పుడు మరి హిందువుల యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా పెద్దమ్మ ఆలయాన్ని కూల్చడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు హిందువులంతా ఓట్లు వేసే ముందు ఆలోచించి వేయాలని వారు అన్నారు పెద్దమ్మ ఆలయాన్ని ఉన్నచోటనే ప్రభుత్వం నిర్మించి ఇవ్వని ఎడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హిందూ బంధువులతో మరియు పెద్దమను కుల దైవంగా భావించే ముదిరాజులతో భారీ భారీ ర్యాలీలు నిర్వహించి కలెక్టర్ల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని చెప్పి ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు మహారాజుల మురళి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాక్సనీ దత్తు రాములు జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచంద్ర చారి మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్ బీజేవైఎం మండల అధ్యక్షులు రజనీకాంత్ మండల ఉపాధ్యక్షులు కోల అల్లూరి మరియు అనిల్ కుమార్ బూత్ అధ్యక్షులు బళ్ళు గణేష్ మంగలి రవి సున్నం రాజు తదితరులు పాల్గొన్నారు



## వేములవాడలో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నేతల నిరసన

**సీపీఐ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు**

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో మురుగునీటి కాలువలు పాడై దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దోమల వ్యాధులు పెరుగుతున్నాయని సీపీఐ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు మండిపడ్డారు వెంటనే డ్రైనేజీలు పునర్నిర్మించి అవసరమైన చోట కొత్త కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు1వ 2వ బైపాస్‌లలో డివైడర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని భక్తుల రాకపోకలకు సరైన రవాణా సదుపాయాలు కల్పించాలని, మోరీలపై బిల్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు మున్సిపల్ అధికారులు రోడ్లు నిర్మించి నీరు నిలిచే చోట చెత్త గడ్డి తొలగించి మురుగు నీరు పారేలా చూడాలని కోరారు జనాభా పెరుగుదల దృష్ట్యా కొత్త స్టాఫ్ నియామకం అవసరమన్నారు ఈ కార్యక్రమంలో ఎల్ల దేవరాజు హనుమంతు ప్రసాంత్ మల్లేశం దేవయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నదానమునకు ఒక లక్ష ఒక రూపాయల విరాళం.

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయానికి హన్మకొండ వాస్తవ్యులైన శ్రీమతి శ్రీ పావని ప్రతాప్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం ట్రస్ట్ కు ఒక లక్ష ఒక రూపాయి విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్ మరియు డొనేషన్ కౌంటర్ క్లర్క్ శ్రీమతి రుద్ర సమీరకు అందజేశారు అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.



## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి.

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన, ఇ. రాజు, వి. జయకుమార్, బి. రాజమౌళి, పి. సారయ్య, యం. నరేంద్ర చారి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకు సూచించారు.



## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే (ఉంగురాల) శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు ఆర్థిక ఇబ్బందులతోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకున్నట్లు సమాచారం మృతుడికి సంతానం లేదు భార్యతో కలసి వేములవాడలోనే ఉంటున్నాడు విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## సిసి రోడ్డు పనులు పరిశీలించి ఆనందం వ్యక్తం చేసిన యువ నాయకుడు-ఎర్రోళ్ల ఎల్లుబాబూ



నీలగిరి వార్త

ఇంద్రనగర్ కాలనీలోనీ సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎర్రోళ్ల ఎల్లుబాబు పాశీలించడం జరిగింది దింట్లో భాగంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మరియు కాలనీ వాసులు ఆనందం వక్తం చేసారు.

## అనాథ బాలల భవిష్యత్‌కి మిషన్ వాత్సల్య వేదిక..
### స్వయంగా బాలలతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మిషన్ వాత్సల్య పథకం కింద తల్లిదండ్రులను కోల్పోయిన 18 సంవత్సరాల లోపు బాలలకు ప్రోత్సాహకంగా స్పాన్సర్షిప్ అందించేందుకు ప్రత్యేక సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాథమికంగా 32 మంది లబ్ధిదారులను గుర్తించి వారి ధ్రువీకరణ పత్రాలను మరియు ఆర్థిక స్థితిగతులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ స్వయంగా బాలలతో ముఖాముఖి మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారిని ధైర్యంగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు అవసరమైన సదుపాయాలను వెంటనే కల్పించాలంటూ జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మీరాజాం ఆదేశాలు జారీ చేశారు అనాథ పిల్లలకు సాయం కింద ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు అవసరమైన వారికి రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు హాస్టల్ సదుపాయం వంటి అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అంజయ్య సభ్యులు కాజ్ మోహినోదీన్ డిహబ్ కోఆర్డినేటర్ రోజా డిసిపిఓ కవిత ఎల్సిపిఓ అంజయ్య పీఓ ఎన్ఐసీ గగన్, పీఓ ఐసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## హరిహర వీరమల్లు సినిమాను ఉచితంగా ప్రదర్శించిన బిజెపి నేతలు
### పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్
### టికెట్ల స్పాన్సర్ బీజేపీ పట్టణ కార్యదర్శి బచ్చు వంశీ కృష్ణ
### ముఖ్య అతిథిగా నాయకులు ప్రతాప రామకృష్ణ

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవల నటించిన హరిహర వీరమల్లు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సినిమా ఉచిత ప్రదర్శన ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని చక్కగా వివరించి హిందూ ఐక్యత గురించి తెలియజేసే సినిమా హరిహర వీరమల్లు కాబట్టి బిజెపి కార్యదర్శి బచ్చు వంశీ సహకారంతో ఈ సినిమా నాలుగు షోలు ఫ్రీగా ప్రదర్శించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉచిత టికెట్లను ప్రజలకు అందించి కేక్ కట్ చేసి సినిమా ప్రదర్శనలో పాల్గొన్న ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సనతన ధర్మాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలకు కట్టుబొట్టు నేర్పించాలని హిందువుల ఐక్యతకు అందరూ ముందడుగు వేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమ స్పాన్సర్ బచ్చు వంశీ మాట్లాడుతూ నేను ఈ సినిమా చూసిన వెంటనే ఇది ప్రతి ఒక్క హిందువుకు చూపించాలని తపనతో నా వంతుగా ఈ సినిమా థియేటర్లలో నాలుగు షోలు ఫ్రీగా చూపించడానికి సహకరించిన టాకీస్ యాజమాన్యానికి బిజెపి పట్టణ కార్యవర్గానికి సీనియర్ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు వేములవాడ పట్టణ ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కట్కామ్ శ్రీనివాస్ గోపు బాలరాజు బండ మల్లేశం యాదవ్ బిల్లా కృష్ణహరి మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మారం ప్రవీణ్ కుమార్ అరుణ్ తేజ చారి మెగా ఫ్యాన్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది
## రైతులకు ఎరువుల కొరత లేదు..రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోధంను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు బుధవారం ఇందిర మహిళ శక్తి పథకంలో భాగంగా విఘ్నేశ్వర గ్రామైక్య సంఘం వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఎరువుల గోధంను ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు వారు మాట్లాడుతూ రైతులకు సంబందించిన ఎరువులు విత్తనాలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు గతంలో రైతులు పడుతున్న సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేస్తాయని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘాల ద్వారా ప్రత్యేక చొరవ తీసుకుతుందని వాటి ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి గతంలో సహకార సంఘాల పాత బకాయిలను రద్దు చేసారని అన్నారు నేడూ వాణిజ్య బ్యాంక్ లంతో పాటు సహకార సంఘాలు పోటిపడు తున్నాయంటే అది అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కల్పించిన వేసులుబటన్నారు గతంలో మక్కలకు కూడ మద్దతు ధర కల్పించడం జరిగిందని రైతులకు ఉచిత విద్యుత్ అందజేయడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సుమారు 1 లక్షా పై చిలుకు నిధులు రైతులకు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు ఏక కాలంలో రుణమాఫి సన్నం వడ్లకు 500 బోనస్ ఒకే టోకెన్ లో రైతూ భరోసా వంటి అనేక కార్యక్రమాలను అందజేయడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేదన్నారు మూడు రోజుల క్రితం మహిళ తల్లులకు చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో కోనయపల్లి లో ఎరువుల దుకాణాలు ప్రారంభం చేయడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వంలో మహిళను కోటీశ్వరులు చేయడం కోసం



రాష్ట్ర ప్రభుత్వం 21 వెల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు నియోజకవర్గ పరిధిలో ప్రతీ గ్రామంలో మహిళ సంఘం బిల్డింగ్ నిర్మాణం చేస్తానని తెలిపారు నూకలమర్రి గ్రామంతో 1995 నుండీ అనుబంధం ఉందని గుర్తు చేశారు రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నూకలమర్రి గ్రామంలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఇందిరమ్మ ఇల్లు పరిశీలన నూకలమర్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు దివ్య ఇల్లును ప్రభుత్వ విప్ సందర్శించారు ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ కృషితో గత 5 సంవత్సరాల స్వంత ఇంటి కల నెరవేరిందని సంతొషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ రొండి రాజు ఫ్యాక్స్ ఛైర్మెన్ తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు వకులబరణం శ్రీనివాస్ వైస్ చైర్మన్ డైరక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాల్వల పనులు ప్రారంభం
### -ఇప్పటికే మత్తడి నిర్మాణం పూర్తి-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### -కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పై సమీక్ష సమావేశం
### -పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులు

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

త్వరలోనే కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాల్వల పనులు ప్రారంభం కానున్నాయి అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు బుధవారం భీమారం మండల కేంద్రంలో భీమారం మేడిపల్లి కథలాపూర్ మూడు మండల ప్రజల జలప్రదాయని కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పై జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను ముమ్మరంగా కొనసాగించ వలసిందిగా కాంట్రాక్టర్ కు సూచించడం జరిగింది గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన 3 ఎకరాల భూ సేకరణ నష్ట పరిహారాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారికి ఇవ్వడం జరిగింది అన్నారు స్టేజి 2 ఫేస్ 1 శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా 2005లో 1731 కోట్లతో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.. 2018 ఎన్నికల్లో 200 కోట్లతో ఆనాడు అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఫౌండేషన్ వేసి ఈ దసర కే నీళు ఇస్తామని చెప్పి అలాంటి దసరాలో ఎన్ని పోయినా కానీ ప్రాజెక్టు నిర్మాణంలో ముందడుగు లేదని అన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక ఆందోళనలు చేశామని గుర్తు చేశారు గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం చేయకుండా నిర్లక్ష్యం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కాలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనుల సకాలంలో పూర్తి చేయాలని అధికార్లకు సూచించి రాష్ట్రంలోని మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తీ చేసే వాటిలో చేర్చి 350 కొట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయిం చడం జరిగిందని ఇప్పటికే మొత్తం నిర్మాణం పూర్తయిందని



తెలిపారు.. 2018 లో బిఆర్ఎస్ వారు కనీసం భూ సేకరణ కోసం కూడా డబ్బులు లేకుండా ఎన్నికల్లో ఓట్ల కోసమే శంకుస్థాపన చేశారు ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే కూడి ఎడమ కాలువల నిర్మాణానికి 500 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు.. మొదటి దఫా భూసేకరణ కు 10 కోట్ల నిధులు మంజూరీ అయి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని ఆది శ్రీనివాస్ తెలిపారు.

## పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్

నీలగిరి వార్త

మాజీ ఫుడ్ కమీషన్ చైర్మన్ తిరుమల్ రెడ్డి మాతృమూర్తి కొమ్ముల లింగమ్మ ఇటీవల కాలం చేయడంతో బిక్నూర్ మండలం లక్ష్మీదేవినిపల్లి గ్రామంలో తిరుమల్ రెడ్డిని వారి కుటింబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల.ప్రశాంత్ రెడ్డి,ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వారి వెంట నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు ఉన్నారు.



## హన్మాజిపేట్ స్కూల్ లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం
### జిల్లా సైబర్ సెల్ (డి4సీ)వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో విద్యార్థులకు పలు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు ముఖ్యం గా ఓటీపి ఫ్రాడ్ ఏపికే ఫైల్ ఫ్రాడ్ అదేవిదంగా సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షించుకోవాలి సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండగలరు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం మరియు సురక్షితంగా ఉపయోగించడం విద్యార్థులు మరియు సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం షాపింగ్ అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదాలు మరియు జాగ్రత్తలు ఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం మరియు ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు సైబర్ మోసానికి గురి అయితె డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయటం వంటి విషయాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమం లో జిల్లా సైబర్ సెల్ నుండి రాజు శ్రీకాంత్ వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ రాజశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్స్ లో మేడిపల్లి మండల పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేయడం జరిగింది గత పది సంవత్సరాలలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన గాని ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన 15 నెలల్లోనే రేషన్ కార్డును మంజూరు చేసిందని లబ్ధిదారులు తెలిపారు



# SPORT NEWS

## బెన్‌స్టోక్స్, జోఫ్రా ఆర్చర్ అవుట్!!

### ఐదో టెస్టు కోసం ఇంగ్లాండ్ జట్టు ప్రకటన

ఇంగ్లండ్ భారత్‌తో జరిగే ఐదో టెస్ట్ కోసం తమ ప్లేయింగ్ లెవెన్‌ను ప్రకటించింది. ఆశ్చర్యకరంగా, కెప్టెన్ బెన్ స్టోక్స్ జట్టు నుంచి అవుట్ అయ్యారు. బెన్ స్టోక్స్ స్థానంలో ఓలీ పోప్ ఐదో టెస్ట్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. ప్లేయింగ్ లెవెన్‌లో స్టోక్స్ స్థానంలో యువ స్టార్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్‌కు అవకాశం లభించింది. స్టోక్స్‌తోపాటు స్పిన్ ఆల్ రౌండర్ లియామ్ డాసన్ కూడా ఐదో టెస్ట్ నుంచి వైదొలిగాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదో టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జరుగుతుంది. ఇంగ్లండ్ ఈ టెస్ట్ మ్యాచ్ కోసం నలుగురు ఫాస్ట్ బౌలర్లను తమ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చింది. ఇంగ్లీష్ జట్టులో ఒక్క స్పిన్నర్ కూడా లేకపోవడం కూడా ఆశ్చర్యకరం. అదే సమయంలో, భారత జట్టు ఈ మ్యాచ్‌లో ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇంగ్లండ్ డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ కూడా ఐదో టెస్ట్ నుంచి దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరాడు. మొత్తం నలుగురు ఆటగాళ్లను ఐదో టెస్ట్ నుంచి తొలగించారు. ఇందులో ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్, బ్రైడన్ కార్స్, కెప్టెన్ బెన్ స్టోక్స్, స్పిన్ ఆల్ రౌండర్ జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. వీరందరి స్థానంలో జాకబ్ బెథెల్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేరారు. ఐదో టెస్ట్ కోసం ఇంగ్లండ్ ప్లేయింగ్ ఎలెవన్– జాక్ క్రాలీ, బెన్ డకెట్, ఓలీ పోప్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జాకబ్ బెథెల్, జేమీ స్మిత్ (వికెట్ కీపర్), క్రిస్ వోక్స్, గస్ అట్కిన్సన్, జేమీ ఓవర్టన్, జోష్ టంగ్. భారత్, ఇంగ్లండ్ మధ్య టెస్ట్ సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని కెన్నింగ్‌టన్ ఓవల్‌లో జూలై 31న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఆతిథ్య ఇంగ్లండ్ సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలో ఉంది. సిరీస్‌ను కోల్పోకుండా ఉండాలంటే టీమ్ ఇండియా ఈ మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాలి, ఒకవేళ ఈ టెస్ట్ డ్రాగా ముగిసినా సిరీస్ ఇంగ్లీష్ జట్టుకే దక్కుతుంది.




## ఆర్‌సీబీ నుంచి విరాట్ కోహ్లీని తప్పించేందుకు భారీ స్కెచ్

### మాజీ ఇంగ్లాండ్ స్టార్ మొయిన్ అలీ సంచలన వ్యాఖ్యలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీకి ఐపీఎల్ ట్రోఫీని గెలిపించడంలో విరాట్ కోహ్లీ సుదీర్ఘ కాలం పాటు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, అనేక సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయితే, 2019లో కోహ్లీ కెప్టెన్సీని తొలగించి, మరో ఆటగాడికి పగ్గాలు అప్పగించే ఆలోచన యాజమాన్యం చేసిందన్న సంచలన విషయాన్ని మాజీ ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ మొయిన్ అలీ ఇటీవల వెల్లడించారు. ఈ వార్త క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో బెంగళూరు కి 2019 సీజన్ ఒక పీడకలగా మిగిలిపోయింది. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో, జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలు మాత్రమే సాధించి, పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఈ ఘోర ప్రదర్శన అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేయడమే కాకుండా, ఫ్రాంచైజీ లోపల పెద్ద మార్పులకు, ముఖ్యంగా నాయకత్వ మార్పుకు దారితీసేలా అంతర్గత చర్చలను రేకెత్తించింది. అప్పట్లో జట్టులో భాగమైన మొయిన్ అలీ వెల్లడించిన ప్రకారం, కోహ్లీ స్థానంలో పార్థివ్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించే విషయాన్ని ఫ్రాంచైజీ సీరియస్‌గా పరిశీలించింది. "అవును, అతడు (పార్థివ్) దాదాపు కెప్టెన్ అయ్యేవాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను" అని మొయిన్ అలీ ఓ మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. "గ్యారీ కిర్‌స్టన్ అక్కడ కోచ్‌గా ఉన్న చివరి సంవత్సరంలో, పార్థివ్ కెప్టెన్ కావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతడికి అద్భుతమైన క్రికెట్ మెదడు ఉంది. అప్పట్లో అదే చర్చ జరిగింది" అని అలీ వెల్లడించారు. అయితే, ఏ కారణాల వల్ల ఈ మార్పు జరగలేదో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. విరాట్ కోహ్లీ 2013లో డేనియల్ వెటోరి నుంచి పూర్తిస్థాయి కెప్టెన్సీ పగ్గాలు అందుకున్నాడు. 2021 వరకు అతను నడిపించాడు. ఆ తర్వాత తన పనిభారాన్ని తగ్గించుకోవడానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అతని కెప్టెన్సీలో 2016లో ఫైనల్‌కు చేరినప్పటికీ, ఐపీఎల్ ట్రోఫీని గెలవలేకపోయింది. 2017లో ఎనిమిదో స్థానంలో, 2019లో మళ్ళీ అట్టడుగు స్థానంలో నిలవడంతో, కోహ్లీ నాయకత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. అతని వ్యూహాలు, తరచుగా ప్లేయింగ్ 11లో మార్పులు జట్టు అస్థిర ప్రదర్శనలకు కారణాలుగా పేర్కొనబడ్డాయి. 2021లో కోహ్లీ కెప్టెన్సీ నుంచి వైదొలగిన తర్వాత, ఫాఫ్ డు ప్లెసిస్‌కు పగ్గాలు అప్పగించింది. ఆ తర్వాత రజత్ పాటిదార్ కెప్టెన్సీలో 2025లో తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయంలో కోహ్లీ బ్యాట్స్‌మెన్‌గా కీలక పాత్ర పోషించాడు, యువ ఆటగాళ్లకు మార్గదర్శకుడిగా వ్యవహరించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే ఫ్రాంచైజీకి 18 సీజన్ల పాటు ఆడిన ఏకైక ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. మొయిన్ అలీ చేసిన ఈ వ్యాఖ్యలు అప్పట్లో కోహ్లీ ఎదుర్కొన్న ఒత్తిడిని, అతని కెప్టెన్సీపై జరిగిన అంతర్గత చర్చలను మరోసారి తెరపైకి తెచ్చాయి. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా, విరాట్ కోహ్లీ ఆర్‌సీబీకి ఒక ఐకాన్‌గా, అభిమానుల గుండెల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు.

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నమెంట్‌లోని 14వ మ్యాచ్ క్రికెట్ చరిత్రలో ఒక వింత సంఘటన ఎప్పటికీ గుర్తుండిపోతుంది. లీసెస్టర్‌లోని గ్రేస్ రోడ్ మైదానంలో పాకిస్తాన్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్ మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఛాంపియన్స్ 10 వికెట్ల తేడాతో భారీ విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ఫలితం కంటే కూడా ఆస్ట్రేలియా ఛాంపియన్స్ పేసర్ జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. ఎందుకంటే, ఆ ఓవర్ పూర్తి కాకముందే మ్యాచ్ ముగిసిపోయింది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ తరఫున 8వ ఓవర్ వేయడానికి వచ్చిన జాన్ హేస్టింగ్స్, తన బౌలింగ్‌తో క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ ఓవర్‌లో అతను ఏకంగా 12 వైడ్‌లు, ఒక నో బాల్ వేశాడు. అంటే, 13 ఎక్స్ ట్రా బాల్స్. మొత్తంగా అతను 18 బంతులు వేశాడు.. కానీ అందులో కేవలం 5 బంతులు మాత్రమే వేశాడు. ఆ ఓవర్ పూర్తి కాకముందే పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు సులువుగా లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించింది. హేస్టింగ్స్ ఈ ఓవర్‌లో 20 పరుగులు సమర్పించుకోవడమే కాకుండా, మ్యాచ్ కూడా ముగిసిపోయింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్తాన్ ఛాంపియన్స్ కెప్టెన్ షోయబ్ మాలిక్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అతని నిర్ణయం సరైనదే అని నిరూపితమైంది. ఆస్ట్రేలియా ఛాంపియన్స్ జట్టు కేవలం 74 పరుగులకే కుప్పకూలింది. మొత్తం జట్టు 11.5 ఓవర్లలోనే పెవిలియన్ చేరింది. పాకిస్తాన్ మాజీ స్పిన్ దిగ్గజం సయీద్ అజ్మల్ తన అద్భుతమైన బౌలింగ్‌తో 6 వికెట్లు పడగొట్టగా, ఇమాద్ వసీం 2 వికెట్లు తీసుకున్నాడు. కంగారూ ఛాంపియన్స్ జట్టు తరఫున బెన్ డంక్ అత్యధికంగా 26 పరుగులు చేశాడు. 75 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఛాంపియన్స్ ఓపెనర్లు ఎలాంటి తప్పు చేయలేదు. జట్టు 7.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి ఘన విజయం సాధించింది. షర్జీల్ ఖాన్ 23 బంతుల్లో 32 పరుగులు, షోయబ్ మక్సూద్ 26 బంతుల్లో 28 పరుగులు చేసి జట్టుకు ఏకపక్ష విజయాన్ని అందించారు. అద్భుత ప్రదర్శన చేసిన సయీద్ అజ్మల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ మ్యాచ్ పాకిస్తాన్ అద్భుతమైన విజయానికి గుర్తుండిపోవడమే కాకుండా, జాన్ హేస్టింగ్స్ వేసిన 18 బంతుల ఓవర్ క్రికెట్ చరిత్రలోని అత్యంత వింత క్షణాలలో ఒకటిగా నిలిచిపోయింది.




## ఆస్ట్రేలియా పేసర్ జాన్ హేస్టింగ్స్ చెత్త రికార్డు

## టీమిండియా స్టాఫ్ తో పిచ్ క్యూరేటర్ వాదనకు దిగాడు

### అందుకే గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు

### టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ



ఐదో టెస్టు వేదికైన ద ఓవల్ మైదానంలో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, పిచ్ క్యూరేటర్ ఫోర్టిస్ మధ్య కాస్త వాగ్వాదం తాజాగా జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా టీమిండియా బ్యాటింగ్ కోచ్ సీతాన్షు కోటక్ వివరణ ఇచ్చాడు. ప్రాక్టీస్ చేస్తున్న తమ వద్దకు వచ్చిన ఫోర్టిస్ కాస్త దురుసుగా ప్రవర్తించినట్లు పేర్కొన్నాడు. నిజానికి ఐదో టెస్టు వికెట్ ను గంభీర్ అండ్ కో చూస్తుండగా, అక్కడికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ నుంచి రెండున్నర మీటర్ల దూరం ఉండాలని కాస్త ఘాటుగా చెప్పాడు. అలాగే టీమిండియా సపోర్టింగ్ స్టాఫ్ తో కాస్త వాదనకు దిగాడు. దీంతో గంభీర్ మధ్యలో కలుగ జేసుకున్నాడు. ఫోర్టిస్, గంభీర్ మధ్య జరిగిన వాగ్వాదం సోషల్ మీడియాను షేక్ చేసింది. అసలేం జరిగిందో తెలియక క్రికెట్ అభిమానులు చర్చకు దిగారు. సదరు వీడియోపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక క్యూరేటర్ ఫోర్టిస్ తో గంభీర్ కాస్త దీటుగా జవాబిచ్చాడు. తమకేం చేయాలో చెప్ప జాలవని గంభీర్ పేర్కొన్నాడు. నిజానికి పిచ్ ను పరిశీలించడానికి వచ్చిన టీమిండియా సభ్యులు స్పైక్ షూలు ధరించలేదు. మాములు షూలు మాత్రమే వేసుకుని వచ్చారు. దీంతో పిచ్ కు వచ్చిన ఇబ్బందేమీ లేదు. అయినప్పటికీ, ఫోర్టిస్ ఇందులో కలుగజేసుకుని భారత సభ్యలతో వాగ్వాదానికి దిగాడు. దీంతో గంభీర్ కలుగ జేసుకుని, వేలు చూపుతూ కాస్త వార్నింగ్ ఇచ్చాడు. దీంతో ఈ వివాదం మొదలైంది. మరోవైపు ఫోర్టిస్ వ్యవహార శైలిపై తాము కంప్లైంట్ చేయబోమని టీమ్ మేనెజ్మెంట్ ప్రకటించింది. ఈ వేదికపై ఇంగ్లాండ్, ఇండియా ల మధ్య మ్యాచ్ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పటివకే సిరీస్ లో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో భారత్ గెలిస్తే, సిరీస్ సమం అవుతుంది. లేకపోతే, 3–1తో ఇంగ్లాండ్ సొంతం అవుతుంది. దీంతో ఈ మ్యాచ్ లో గెలుపు టార్గెట్ గా టీమిండియా బరిలోకి దిగుతోంది. మంగళవారం ప్రాక్టీస్ కు అందరి కంటే ముందుగా సాయి సుదర్శన వచ్చాడు. తొలి టెస్టు తర్వాత నాలుగో టెస్టులో చోటు దక్కించుకున్న సాయి.. చాలా సేపు సాధన చేశాడు. నాలుగో టెస్టులో ఒక అర్ధ సెంచరీతోపాటు డకౌట్ అయ్యాడు. దీంతో ఈ మ్యాచ్ లో రాణించాలని భావిస్తున్నాడు. అలాగే పేసర్ అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్ కూడా చాలాసేపు ప్రాక్టీస్ చేశారు. ఏదేమైనా ఫోర్టిస్ తో గంభీర్ సంవాదం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద టౌన్ గా మారింది.

# సినిమా వార్తలు






## మరోమారు రష్మిక-విజయ్ కాంబో

టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా మరోసారి కలిసి నటించబోతున్నట్లు– తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో వచ్చిన గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వచ్చి మంచి విజయాలు అందుకున్నాయి. దీంతో ఈ హిట్ జోడి మళ్లీ తెరపై రోమాన్స్ చేయబోతున్నట్లు– వార్తలు వస్తున్నాయి. టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ విజయ్ దేవరకొండతో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. టాక్సీవాలా తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో మంచి అంచనాలు ఉన్నాయి. వీడీ 14గా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మిస్తుండగా.. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రం రాబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీలో కథానాయికగా మేకర్స్ రష్మిక మందన్నాని అనుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పండగనే చెప్పుకోవాలి. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు– బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు– ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.




## లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు–బాటు– అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి – సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు.



## హిందీ చిత్రాల గురించి పెద్దగా తెలియదు: మురుగదాస్



వైవిధ్యమైన కథలను ప్రేక్షకుల ముందుకుతీసుకు రావడం లో ముందుంటారు దర్శకుడు మురుగదాస్. ప్రస్తుతం శివకార్తికేయన్ ప్రధాన పాత్రలో 'మదరాసి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. హిందీ సినిమాల విషయంలో తనకు ఏమీ తెలియదని అన్నారు. ఈ విషయంలో తాను దివ్యాంగుడనని ఒప్పుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్‌ఖాన్ హీరోగా ఇటీవల వచ్చిన 'సికందర్' ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. భాష విషయంలో తాను కొంత గందరగోళానికి గురైనట్లు– తెలిపారు. నా మాతృభాష (తమిళ్)లో ప్రాజెక్ట్‌లు చేయడం నాకు సులువు. బలంగా కూడా అనిపిస్తుంది. ఇక్కడి వారికి ఏ కథ నచ్చుతుందో నాకు తెలుసు. సోషల్ మీడియాలో డైలాగులు, వైరలయ్యే క్యాప్షన్‌లపై నాకు అవగాహన ఉంటుంది. యువతకు ఏం నచ్చుతుందో తెలుస్తుంది. ఇతర భాషల విషయంలో ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. నా స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లేలపై మాత్రమే ఆధారపడాలి. తెలుగులో కొంతవరకూ ఫర్వాలేదు. కానీ, హిందీ విషయంలో నాకు ఏమీ అర్థం కాదు. నేను స్క్రిప్ట్ ఇస్తాను. దాన్ని వాళ్లు ఇంగ్లిష్‌లోకి తర్వాత హిందీలోకి అనువదిస్తారు. నేను రాసుకున్న సన్నివేశంపై నాకు ఒక ఆలోచన ఉంటుంది. కానీ, తెరకెక్కించే సమయానికి డైలాగుల విషయంలో గందరగోళం ఏర్పడుతుంది. అందుకే హిందీ చిత్రాలకు వర్క్ చేసే సమయంలో నేను దివ్యాంగుడిని అవుతానని మురుగదాస్ వివరించారు. శివ కార్తికేయన్ – మురుగదాస్ కాంబోలో పాన్ ఇండియా స్థాయిలో 'మదరాసి' తెరకెక్కుతోంది. రుక్మిణీ వసంత్ కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటు–న్న ఈ మూవీని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీత దర్శకుడిగా వ్యవహరించారు.